RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 26, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, గురువారం - 01 - మే - 2025 , వెల రూ.5/-

## పహల్గామ్ దాడి..
## జాతీయ భద్రతా సలహా బోర్డుపై కేంద్రం కీలక నిర్ణయం




- జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వవస్థీకరించిన కేంద్రం
- బోర్డుకు నూతన ఛైర్మన్‌గా 'రా' మాజీ అధిపతి అలోక్ జోషి నియామకం
- మరో ఆరుగురు సభ్యులతో బోర్డు విస్తరణ
- మాజీ సైనిక, పోలీసు అధికారులకు బోర్డులో చోటు

## విశాఖలో మళ్లీ వర్షం..
## సింహాచలంలో భక్తుల దర్శనానికి ఇక్కట్లు



విశాఖలో మళ్లీ వర్షం మొదలైంది. ఇప్పటికే సింహాచలం అప్పన్న సన్నిధిలో భారీగా భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. వర్షం కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక కొండ దిగువన బస్సులు దొరక్క భక్తులు అవస్థలు పడుతున్నారు. సమయానికి బస్సులు రాకపోవడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి కొండ కిందనే ఉండిపోయామని.. మిగతా..2లో

## రష్యా "విక్టరీ డే" పర్యటనకు దూరంగా ప్రధాని మోడీ..!




న్యూఢిల్లీ : మే 9న రష్యా రాజధాని మాస్కోలో జరిగి రష్యా "విక్టరీ డే" వేడుకలు ప్రధాని నరేంద్రమోడీ గైర్హాజరు అవుతున్నట్లు సమాచారం. ప్రధాని మోడీ హాజరుకావడం లేదని క్రెమ్లిన్ ప్రతినిధి బుధవారం రాయిటర్స్‌తో చెప్పారు. ప్రధాని మోడీ నిర్ణయం వెనక కారణా లను రష్యన్ అధికారులు పేర్కొన్న నప్పటికీ, పహల్గామ్ దాడి నేపథ్యంలోనే ఈ వేడుకలకు మిగతా..2లో

## గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న: కేసీఆర్




- సామాజిక అభ్యుదయవాది బసవేశ్వరుని జయంతి నేడు
- సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కేసీఆర్ కితాబు
- ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్న కేసీఆర్

# ఫామ్ హౌస్ కే పరిమితమై...
# ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారు: రేవంత్ రెడ్డి

**12వ శతాబ్దంలోనే సమాజంలో అనేక మార్పులకు పునాదులు వేసిన విప్లవకారుడు బసవేశ్వరుడు**

- బసవన్న స్ఫూర్తితో మా ప్రభుత్వం పనిచేస్తోంది
- ఆయన జయంతి రోజున పదోతరగతి ఫలితాలు విడుదల చేసుకోవడం సంతోషం
- ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబంప్రతీ మనిషి గౌరవంగా బతికేలా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలి.
- ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబం
- ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబంకుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవన్న
- ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబంవరంగల్ లో సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించిండు.
- ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబంప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు కేసీఆర్‌కు లేదు
- ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబంప్రజలు విజ్ఞులు.. ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు

మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటున్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు.



హైదరాబాద్ : ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం బలంగా ఉండాలని, ప్రజా సమస్యలను ప్రస్తా వించ కుండా ఉత్త విమర్శలు చేస్తూ కాలయాపన చేయ డం కాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీమహాత్మ బసవేశ్వర జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బీఆర్ ఎస్‌ను, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 12వ శతాబ్దంలోనే సమాజంలో మిగతా..2లో




## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల..
## బాలికల హవా.. సత్తా చాటిన గురుకులాలు

హైదరాబాద్ : తెలంగాణలో 2024లోని టెన్త్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు వచ్చిన 9.85 లక్షల మంది విద్యార్థుల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ శాతం 1.47 పాయింట్ల మెరుగుదలని సూచిస్తోంది, ఇది విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం చేసిన ప్రగతి చాటుతుంది. ఈ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర విద్యామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో రెగ్యులర్ , ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారు. విడుదలైన ఫలితాల ప్రకారం, రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 92.78 శాతంగా నమోదైంది. ఇది గత ఏడాది నమోదైన 91.31 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల, దాదాపు 1.47 శాతం అధికం. ఫలితాల వివరాల్లోకి వెళితే, ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈసారి కూడా బాలికలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకున్నారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణతతో వారిని అధిగమించారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికల ఉత్తీర్ణత శాతం మిగతా..2లో




## గ్రూప్-1 వ్యవహారంపై
## టీజీపీఎస్సీ ఛైర్మన్‌కు బండి సంజయ్ లేఖ

- వారం రోజుల్లోగా సమగ్ర సమాచారం ఇవ్వాలని ఛైర్మన్‌కు విజ్ఞప్తి
- పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ అభ్యర్థుల ఆందోళన
- తమ సందేహాలు నివృత్తి చేయాలని బండి సంజయ్‌ను కోరిన పలువురు అభ్యర్థులు
- అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు స్పందించిన బండి సంజయ్

## మోహన్‌బాబుకు సుప్రీంకోర్టు షాక్..
## ఆ కేసులో స్టేకు నిరాకరణ



## భారత్ దాడి చేస్తుందన్న పాక్.. రంగంలోకి ఐక్యరాజ్య సమితి

- ఇటు జైశంకర్ కు, అటు పాక్ ప్రధానికి ఐరాసా చీఫ్ ఫోన్ కాల్
- పహల్గామ్ దాడిని ఖండించిన ఆంటోనియో గుటెర్రస్
- ఉద్రిక్తతలను తగ్గించేందుకు మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటన

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీ కారంగా భారత్ తమపై సైనిక చర్యకు సిద్ధమవు తోందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆరోపించింది. దీంతో ఐక్యరాజ్య సమితి రంగంలోకి దిగింది. మంగళవారం ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ఇరు దేశాలకు ఫోన్ చేశారు. భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ లతో ఫోన్ లో మాట్లాడారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన గుటెర్రస్.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు మిగతా..2లో



# కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

- వచ్చే జనాభా లెక్కల్లో కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం
- కేంద్ర కేబినెట్ భేటీ అనంతరం ప్రకటన
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- కాంగ్రెస్ సర్వేల్లో పారదర్శకత లోపించిందని విమర్శ
- జనాభా లెక్కలతో పాటే "కులగణన".. కేంద్రం సంచలన నిర్ణయం..



న్యూఢిల్లీ : కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. రాబోయే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని ప్రకటించింది. బుధవారం కేంద్రం క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేర్చాలని రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ నిర్ణయించినట్లు వెల్లడించారు. మిగతా..2లో



## సింహాచలం ఆలయ ప్రమాద మృతులకు
## రూ.25లక్షల పరిహారం ప్రకటించిన ఏపీ సీఎం

అమరావతి : సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గోడ కూలి భక్తులు మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.3లక్షలు సాయం అందిస్తారు.

ఏపీ సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ :-సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగిన ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులు, మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బుధవారం తెల్ల వారుజామును రిటైనింగ్ వాల్ కూలి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం సీఎం మంత్రులు, అధికారులతో చర్చించారు. మిగతా..2లో

# ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలి

**కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందాం**

- ప్రజలకు వాస్తవాలు తెలియజేసి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచన
- సీఎం చంద్రబాబు పిలుపు
- పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం
- ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం
- టీడీపీ నేతలు, కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్

**రాజధాని పనుల పున: ప్రారంభ కార్యక్రమానికి రావాలి..**



అమరావతి : అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్రంలోని టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కదలిరావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో మిగతా..2లో

## సింహాచలం ఘటన దురదృష్టకరం.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి..



అమరావతి :సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి 8 మంది భక్తులు మృతిచెందిన ఘటన దురదృష్ట కరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మిగతా..2లో

## గోడ కూలుతుందని ఎవరూ అనుకోలేదు...
## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: అనిత



- సింహాచలం ఆలయం వద్ద గోడకూలి ఏడుగురి మృతి
- తాము దర్శనం చేసుకుని వచ్చాక గోడ కూలిన ప్రమాదం గురించి తెలిసిందన్న అనిత
- అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో కూడా తాము ఇక్కడే ఉన్నామని వెల్లడి

అమరావతి : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మిగతా..2లో

## పహల్గామ్ దాడి..
## జాతీయ భద్రతా సలహా బోర్డుపై కేంద్రం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : దేశ భద్రతా యంత్రాంగాన్ని పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబీ)ను కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ బోర్డుకు నూతన ఛైర్మన్‌గా రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ ('రా') మాజీ అధిపతి అలోక్ జోషిని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి జరిగిన నేపథ్యంలో, దేశ భద్రతకు సంబంధించిన ఈ కీలక నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది.భద్రతా వ్యవహారాలపై ఏర్పాటైన కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలోక్ జోషితో పాటు మరో ఆరుగురు మాజీ ఉన్నతాధికారులను బోర్డులో సభ్యులుగా నియమించారు. వీరిలో వైమానిక దళానికి చెందిన మాజీ అధికారి ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, సైన్యానికి చెందిన రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, నౌకాదళ మాజీ అధికారి అడ్మిరల్ మోంటీ ఖన్నా ఉన్నారు.వీరితో పాటు మాజీ ఐపీఎస్ అధికారులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ దౌత్యవేత్త బి. వెంకటేశ్ వర్మలను కూడా సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ నియామకాల ద్వారా వివిధ రంగాల్లో అనుభవజ్ఞులైన నిపుణులను భద్రతా సలహా బోర్డులోకి తీసుకువచ్చినట్లయింది. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడికి ప్రతిస్పందన విషయంలో పూర్తి స్వేచ్ఛను భద్రతా బలగాలకే ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలనేదే జాతీయ సంకల్పమని, దానిని నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భద్రతా యంత్రాంగానికి మరింత పదును పెట్టే చర్యల్లో భాగంగానే ఎన్ఎస్ఏబీ పునర్వ్యవస్థీకరణ జరిగిందని తెలుస్తోంది.

## విశాఖలో మళ్లీ వర్షం..
## సింహాచలంలో భక్తుల దర్శనానికి ఇక్కట్లు

మొదటి పేజి తరువాయి

ఇంకెన్ని గంటలు కింద ఉండాలంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు భక్తులు రద్దీ పెరగడంతో బస్టాండ్ ఏరియా అంతా కిటకిటలాడుతోంది. మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఘటనతో అధికా రులు పరిమితి సంఖ్యలో భక్తులు అనుమతి ఇస్తున్నారు. మరోసారి అలాంటి దుర్ఘటనలు జరగకుండా ముం దు జాగ్ర త్తలు తీసుకుంటున్నారు. సింహాచలంలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పో యారు. నలు గురు గాయ పడ్డారు. ఇక ఈ ఘటనలో ఇద్దరు సాఫ్ట్‌వేర్ దంపతులతో పాటు ఇద్దరు స్నేహితులు ప్రాణాలు కోల్పో యారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడం విచారకరం. ఇక మృతుల కుటుంబాలకు రూ.25లక్షల పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ ఘటనపై దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశంచింది. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదే శించింది.

## రష్యా "విక్టరీ డే" పర్యటనకు దూరంగా ప్రధాని మోడీ..!

మొదటి పేజి తరువాయి

దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ వేడుకలకు భారత్ తరుపున ప్రాతినిధ్యం వహించవచ్చని తెలుస్తోంది. 26 మంది టూరిస్టుల్ని బలితీసుకున్న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఏర్పడింది. భద్రతా పరిస్థితుల దృష్ట్యా మోడీ రష్యా పర్యటనకు వెళ్లడం లేదని తెలుస్తోంది. ఈ పరిణామం గురించి భారత్ ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. రెండవ ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయం సాధించిన రష్యా, విజయానికి 80వ వార్షికోత్సవం వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల కోసం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సహా అనేక మంది అంతర్జాతీయ నాయకులు రష్యాకు వస్తారని భావిస్తున్నారు. 1945లో నాజీ జర్మనీపై రష్యా, మిత్ర పక్షాల విజయానికి గుర్తుగా "విక్టరీ డే"ని జరుపుకుంటారు. ప్రధాని మోడీ చివరిసారిగా జూలై 2024లో రష్యా పర్యటనకు వెళ్లారు.

## గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న: కేసీఆర్

హైదరాబాద్ : కుల, వర్ణ, లింగ వివక్షను వ్యతిరేకించి పోరాడిన సామాజిక అభ్యుదయవాది, వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు బసవేశ్వరుని జయంతి నేడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సామాజిక సేవను స్మరించుకున్నారు. ధార్మిక ప్రవచనాలు, వచన సాహిత్యం, వాటి కార్యాచరణ ద్వారా సమానత్వం కోసం పాటుపడిన గొప్ప సామాజిక విప్లవకారుడు బసవన్న అని కేసీఆర్ కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడిన దార్శనిక పాలకుడిగా ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. బసవేశ్వరుని ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని చెప్పారు.

## గ్రూప్-1 వ్యవహారంపై టీజీపీఎస్సీ ఛైర్మన్‌కు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై నెలకొన్న వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ పరీక్షల నిర్వహణ తీరుపై సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లోగా అందించాలని కోరుతూ ఆయన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షల ప్రక్రియలో అవకతవకలు, లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ అభ్యర్థులు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రూప్-1 పరీక్షల విషయంలో తమకు అనేక సందేహాలున్నాయని, అవినీతి, అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు అభ్యర్థులు ఇటీవల బండి సంజయ్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకున్న బండి సంజయ్, ఈ మేరకు టీజీపీఎస్సీకి లేఖ రాశారు. అభ్యర్థులు లేవనెత్తిన ప్రధాన సందేహాలను, ఆరోపణలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను వారం రోజుల్లోగా అందజేయాలని టీజీపీఎస్సీ ఛైర్మన్‌ను కోరారు.

## మోహన్‌బాబుకు సుప్రీంకోర్టు షాక్.. ఆ కేసులో స్టేకు నిరాకరణ

హైదరాబాద్ :: సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు.

## భారత్ దాడి చేస్తుందన్న పాక్.. రంగంలోకి ఐక్యరాజ్య సమితి

మొదటి పేజి తరువాయి

మధ్యవర్తిత్వానికి సిద్ధమని తెలిపారు. అన్ని రకాల ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఖండిస్తుందని, పహల్గామ్ ఘటనపై భారత్ చేస్తున్న ఆరోపణలను తిరస్కరిస్తున్నామని షరీఫ్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై పారదర్శక, తటస్థ దర్యాప్తు జరపాలని, కశ్మీర్ వివాదాన్ని ఐరాస భద్రతా మండలి తీర్మానాల ప్రకారం పరిష్కరించాలని గుటెర్రస్‌ను కోరినట్లు తెలిపారు. శాంతికి కట్టుబడి ఉంటామని, అయితే సార్వభౌమాధికారాన్ని సవాల్ చేస్తే పూర్తి శక్తితో ప్రతిఘటిస్తామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, యూఎన్ సెక్రటరీ జనరల్ గుటెర్రస్‌తో జరిగిన సం భాషణ వివరాలను భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వెల్లడించారు. పహల్గామ్ ఉగ్రదాడిని గుటెర్రస్ నిస్సం దేహంగా ఖండించడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వారిని, ప్రణాళిక రచించిన వారిని, వారికి సహకరించిన వారిని చట్ట ప్రకారం కచ్చితంగా శిక్షించాల్సిన అవసరం ఉందని ఇరువురం ఏకీభవించామని జైశంకర్ పేర్కొన్నారు. ఈ విషయంలో భారత్ దృఢ నిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫోన్ కాల్స్‌ను యూఎన్ అధికార ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ ధృవీకరించారు. ఏప్రిల్ 22 నాటి ఉగ్ర దాడిని సెక్రటరీ జనరల్ తీవ్రంగా ఖండించారని, చట్టబద్ధమైన మార్గాల ద్వారా బాధ్యులను గుర్తించి న్యా యం చేయాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారని తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి, మధ్యవర్తిత్వం వహించడానికి సెక్రటరీ జనరల్ సిద్ధంగా ఉన్నారని దుజారిక్ వెల్లడించారు.

## సింహాచలం ఆలయ ప్రమాద మృతులకు
## రూ.25లక్షల పరిహారం ప్రకటించిన ఏపీ సీఎం

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ లో జిల్లా అధికారులు, మంత్రులు ఆనం, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపి భరత్, సింహాచలం దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజు పాల్గొన్నారు. ప్రమాద ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారులతో మాట్లాడి ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్న సిఎం మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సిఎం ఆదేశించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, గాయపడిన వారికి రూ.3 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖలో పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

## ఫామ్ హౌస్ కే పరిమితమై... ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారు: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




అనేక మార్పులకు పునాదులు వేసిన విప్లవకారుడు బసవేశ్వరుడు. ఆయన జయంతి రోజున పదోతరగతి ఫలితాలు విడుదల చేసుకోవడం సంతోషం. పరీక్షలు పాసైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు. బసవన్న స్ఫూర్తితో మా ప్రభుత్వం పనిచేస్తోంది. కుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవన్న. బసవేశ్వర స్ఫూర్తితోనే పంచాయతీ రాజ్ పార్లమెంటరీ వ్యవస్థను మనం తెచ్చుకున్నాం. ప్రతీ మనిషి గౌరవంగా బతికేలా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలి. పాలకపక్షం తీసుకునే నిర్ణయాలలో లోపాలను ఎత్తి చూపేందుకే ప్రతిపక్షం అనే వ్యవస్థ ఉంది. మొన్న ఒకాయన(కేసీఆర్‌ను ఉద్దేశించి..) వరంగల్ లో సభ పెట్టి కాంగ్రెస్‌ను విమర్శించిండు. వాళ్లు రజతోత్సవాలు , విజయోత్సవాలు ఏర్పాటు చేసుకుంటే ఆర్టీసీ నుంచి బస్సులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరించింది. వరంగల్ సభలో మేం చేసిన మంచిని అభినందించి ప్రజా సమస్యలను అక్కడ ప్రస్తావించి ఉంటే నిజంగానే ప్రజలు ఆయన్ను అభినందించే వాళ్లు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు?. ఇన్నాళ్లుగా ఆయన ఇంట్లో నుంచి కాలు కదపకుండా జీతభత్యాలు తీసుకున్నారు.. ఇది ఏ చట్టంలో ఉంది?. ప్రతిపక్ష నాయకుడిగా రూ. 65 లక్షలు, వాహనాలు, పోలీస్ భద్రత తీసుకున్నారు. మరి ఎందుకు ప్రతిపక్ష నాయకుడిగా పని చేయకుండా ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫామ్ హౌజ్‌లో పడుకుని ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలచుకున్నారు?. సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన మాట్లాడిండు. రైతు బంధు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వీటిలో ఏది ఆగిపోయింది?. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం.. ఇవేవీ మీకు కనిపించడంలేదా?. మీరు ఏ మత్తులో తూగుతున్నారో మీకే తెలియాలి. కడుపు నిండా విషం పెట్టుకుని విద్వేష పూరితప్రసంగం చేసి ప్రజల్ని రెచ్చగొట్టి ఏం చేయాలనుకుంటున్నారు? ప్రజలు విజ్ఞులు.. ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు కేసీఆర్‌కు లేదు. పదేళ్లు ప్రజలు మెచ్చే పరిపాలన చేస్తాం. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ చేద్దాం రండి. ఏ అంశంపైన అయినా సరే చర్చకు సిద్ధం. కాళేశ్వరం, ఉచిత బస్సు, రుణమాఫీ, రైతు బంధు, మేం ఇచ్చిన 60 వేల ఉద్యోగాలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన వీటిలో దేనిపై చర్చ చేద్దాం చెప్పండి.. కేసీఆర్. చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం. కేసీఆర్ మాటల్లో.. కళ్ళల్లో విషం కనిపిస్తోంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ విలన్ ఎలా అవుతుంది?. పదేళ్లు దోచుకున్న మీకు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు. ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబం. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రకు వెళ్లినట్లు కేసీఆర్ వరంగల్ వెళ్లారు. ఆయన వరంగల్ వెళ్లి పాపాలు కడిగేసుకున్నానుకుంటున్నారు.. కానీ అక్కడికి వెళ్లి అబద్ధాలు మాట్లాడి ఇంకో తప్పు చేశారు. వరంగల్ సభలో నా పేరు కూడా పలకలేకపోయారు బసవేశ్వరుడి స్ఫూర్తితో 'రాష్ట్ర ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి' అనే విధానంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతున్నాం. ప్రజలకు మేలు చేయడమే మా పని ప్రచారం చేయాల్సింది మీరే. మీరే మా బ్రాండ్ అంబాసిడర్లు" అని రేవంత్ అన్నారు.

# ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలి

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కదలిరావాలన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పాం.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని అన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయని, ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ రూ.5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని అన్నారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా రూ.కోటి, రూ.50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. వైసీపీ నేతలు చేయని తప్పులు ఎవరూ చేయలేదు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్... ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని ఆరోపించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించాం. రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని తెలిపారు. కానీ గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందన్నారు.

కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని అన్నారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యాను. పార్టీకి కార్యకర్తలే మూల స్థంబాలని ఆయన తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి అవకాశం లేదన్నారు. ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో...కార్యకర్తలకు కూడా అంతే ఇస్తా అని తెలిపారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందాం. ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల..
## బాలికల హవా.. సత్తా చాటిన గురుకులాలు

మొదటి పేజి తరువాయి

బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉండటం విశేషం. ఇక ప్రైవేట్ విద్యార్థుల విషయానికి వస్తే, వారి మొత్తం ఉత్తీర్ణత శాతం 57.22 శాతంగా ఉంది. ఇక్కడ కూడా బాలికలే పైచేయి సాధించారు. ప్రైవేట్ బాలురు 55.14 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 61.70 శాతం ఉత్తీర్ణతతో వారి కంటే 6.56 శాతం అధికంగా రాణించారు. పాఠశాలల వారీగా ఫలితాలను పరిశీలిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ఇది విద్యా వ్యవస్థలో సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తుంది. అయితే, మరోవైపు రెండు పాఠశాలలు మాత్రం ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణత సాధించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జిల్లాల వారీగా ఫలితాలను విశ్లేషిస్తే, మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా 99.29 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా విద్యా రంగంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వికారాబాద్ జిల్లా అత్యల్పంగా 73.97 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసింది. ఈ జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రాంతాల మధ్య ఉన్న ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు. ఈసారి ఫలితాల్లో గురుకుల పాఠశాలలు తమ సత్తాను మరోసారి చాటాయి. దాదాపు 98.7 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి, సాధారణ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచాయి. క్రమశిక్షణతో కూడిన విద్య, ప్రత్యేక శిక్షణ , నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన ఈ పాఠశాలల విజయానికి ముఖ్య కారణం. ప్రైవేటు పాఠశాలలు కూడా 94.21 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించాయి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఈ పాఠశాలల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడం, ఉపాధ్యాయుల కొరతను అధిగమించడం , విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఫలితాలు మెరుగుపరచవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కులగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజి తరువాయి



కొన్ని రాష్ట్రాలు రాజకీయ సాధనంగా "కులగణన " నిర్వహించాయని, ఈ నేపథ్యంలో రానున్న జనాభా లెక్కలతో పాటే కుల గణన చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ముందు నుంచి కాంగ్రెస్ సహా ఇతర ఇండీ కూటమి నేతలు, రాజకీయ పార్టీలు కుల గణన నిర్వహించాలని కోరుతున్నాయి. తాము అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పాలిత తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఎన్డీయే పాలిత బీహార్ కులగణన నిర్వహించాయి. జాతీయ జనాభా లెక్కలతో కుల గణనను చేర్చడంపై కేంద్ర మంత్రి అశివిని వైష్ణవ్ మాట్లాడుతూ, 'కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎల్లప్పుడూ కుల గణనను వ్యతిరేకించాయి. 2010లో, దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కుల గణన అంశాన్ని పరిగణించాలని అన్నారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందం ఏర్పడింది. చాలా రాజకీయ పార్టీలు కుల గణనను సిఫార్సు చేశాయి." అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ఇండి కూటమి పార్టీలు కులగణను రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయని కేంద్రమంత్రి ఆరోపించారు. కొన్ని రాష్ట్రాలు కులాల గణనను బాగానే చేశాయని, మరొకొన్ని రాష్ట్రాలు మాత్రం పారదర్శకంగా లేని విధంగా రాజకీయ కోణం నుంచి మాత్రమే సర్వేలు నిర్వహించాయని అశ్విని వైష్ణవ్ ఆరోపించారు. ఇలాంటి సర్వేల వల్ల సమాజంలో సందేహాలు సృష్టించారని అన్నారు. మన సామాజిక నిర్మాణం రాజకీయాల వల్ల చెడిపోకుండా, సర్వేలకు బదులుగా కుల గణనను, జనాభా లెక్కల్లో చేర్చామని చెప్పారు. కులగణన నిర్ణయంతో పాటు, 2025-26 చక్కర సీజన్‌లో చెరకుకు న్యాయమైన, లాభదాయకమైన ధర క్వింటాల్‌కి రూ. 355గా నిర్ణయించామని, ఇది బెంచ్ మార్క్ ధర అని, దీని కన్నా తక్కువ ధరకు కొనుగోలు చేయలేరని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి చెప్పారు. షిల్లాంగ్ నుంచి సిల్చార్ వరకు రూ. 22,864 కోట్ల అంచానా వ్యయంతో హై స్పీడ్ కారిడార్ హైవేని నిర్మించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.ం

## సింహాచలం ఘటన దురదృష్టకరం..
## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి..

మొదటి పేజి తరువాయి

ఘటనపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నానని, వర్షాల కారణంగానే గోడ కూలినట్లు సమాచారం అందిందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ ట్వీట్టర్ వేదికగా స్పందించారు. మరోవైపు, ప్రమాదానికి కారణమైన గోడకు ఇరువైపులా అధికారులు ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఘటన జరిగిన సమయంలో గోడ నిర్మాణానికి ఉపయోగించిన రాళ్లు నేరుగా భక్తులపై పడకుండా ఆ ఫెన్సింగ్ అడ్డుకున్నట్టు తెలుస్తోంది. అది లేకపోయినట్లయితే పెను ప్రమాదం జరిగి మృతుల సంఖ్య భారీగా పెరిగేదని సమాచారం. అటు సింహాచలం ఘటనపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. అప్పన్న ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని తెలిపారు. గాయపడిన వారికి విశాఖ కేజీ హెచ్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోందని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం వారి వెంటే ఉందని లోకేష్ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

## గోడ కూలుతుందని ఎవరూ అనుకోలేదు...
## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: అనిత

మొదటి పేజి తరువాయి

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతో పాటు మృతుల కుటుంబాలకు భారీ పరిహారాన్ని ప్రకటించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు మరణించారని, వారిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ఆమె తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చందనోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని, తాను కూడా రెండు రోజుల క్రితం ఏర్పాట్లను పరిశీలించానని అనిత చెప్పారు. "ఇది ఊహించని ఘటన. గోడ కూలుతుందని ఎవరూ ఊహించలేరు. అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో మేం కూడా ఇక్కడే ఉన్నాం, దర్శనం చేసుకుని బయటకు వచ్చాక ప్రమాదం గురించి తెలిసింది. వెంటనే ఇక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాం. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదు" అని తెలిపారు. గోడ కూలిన ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి స్పష్టం చేశారు. కూలిన గోడ నిర్మాణం ఎప్పుడు జరిగింది? కాంట్రాక్టర్ ఎవరు? నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు ఉంటుందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మరోవైపు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింహాచలం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. గోడ కూలిన ఘటనపై లోతైన విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, బాధితుల కుటుంబాల్లో అర్హులైన వారికి దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## భారతీయులను పాక్ హైకమిషన్
## అధికారి బెదిరించిన ఘటనపై స్పందించిన బ్రిటన్



లండన్‌లో పహల్గామ్ దాడికి వ్యతిరేకంగా ప్రదర్శన చేస్తున్న భారతీయులను పాకిస్థాన్ హైకమిషన్ అధికారి బెదిరించినట్లు వచ్చిన వీడియోపై బ్రిటన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు బ్రిటన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిటన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. ఈ దాడికి పాల్పడిన దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని కెనడా విదేశాంగ శాఖ ప్రతినిధి భారత్‌ను కోరారు. ఉగ్రవాద నిర్మూలనకు న్యూఢిల్లీ చేస్తున్న పోరాటంలో తమ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. భారత్, పాకిస్థాన్‌లతో తమకు స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగాలని తాము కోరుకోవడం లేదని అన్నారు. కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనాల్సిన బాధ్యత భారత్, పాకిస్థాన్‌లపై ఉందని బ్రిటన్ సూచించింది.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు

( చేరాల రవీందర్,మంథని ఆర్సి ఇంచార్జ్ )







మంథని, ఏప్రిల్ -30 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని నియోజక వర్గం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన కెక్కర్ల భాగ్య అదేవిధంగా మార్కొండ అశ్విత - సంతోష్ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో బుధవారం కాంగ్రెస్ నాయకులు, బంధువులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామచందర్ రావు, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కేక్కర్ల స్వరూప , మాజీ వార్డ్ మెంబర్ సది, శ్రీనివాస్, వెంకన్న, సదానందం,శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ యూత్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోచమ్మ మందిరం పునర్ నిర్మాణం భూమి పూజ

పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి,జిల్లా:నారాయణఖేడ్:ఏప్రిల్ 30,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్)(**నేటి శుభోదయ**): నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో స్వర్గీయ పీకేఆర్ స్వగృహం పక్కనా పురాతన మత్తడి పోచమ్మ గుడి పునర్నిర్మాణ భూమి పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి తాజా మాజీ చేర్మెన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్. కోన్సిలర్ హన్మడ్లు. కాలనీ పెద్దలు.రాజు పాటిల్.రఘు. సంతోష్ రవి. రాజు. నారాయణ. నర్సింహా. బజా సాయిలు. నారాయణ. కృష్ణ .నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



మెదక్ జిల్లా: అల్లదుర్గ్:ఏప్రిల్ 30,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్)(**నేటి శుభోదయ**): అల్లాదుర్గ్ మండలంలోని అన్ని గ్రామాల కు సంబంధించి ఎనిమిది లక్షల ఐదు వేల రూపాయల సహాయ నిది చెక్కులను అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది .అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. మండలం లోని వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాష్ రావు శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ మహేష్ బీసీ సెల్ అధ్యక్షులు నర్సింలు కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బేతయ్య కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ కొంక శ్రీశైలం సదానందం అమీర్ ఇమ్రాన్ వెంకట్ షరీఫ్ రాజు శ్రీశైలం శీను శ్రీకాంత్ సురేష్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల కు ఇవ్వడం జరిగింది

## రక్షిత ఫార్మ కంపెనీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు) : కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



వియ్యంకులు చందన రామేశ్వర రావు హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో రక్షిత డ్రగ్స్ మరియు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేశారు. బుధవారం ఫార్మా కంపెనీ నూతన కార్యాలయాన్ని కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ సీపీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు దంపతులు, కె వి ప్రకాశ్ రావు,కదిరి పార్థసారథి దంపతులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త గిరిధర్ రెడ్డి,వరికుంటపాడు మాజీ ఎంపీపీ సుంకర వెంకటాద్రి, సుంకర అంజనాద్రి,తాతారావు ,డాక్టర్ కదిరి వరుణ్, అవినాష్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు

## న్యూ జేపీ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 30, (నేటి శుభోదయ ): భద్రాచలంలోని చర్ల రోడ్ లో గల కేకే ఫంక్షన్ హాల్ దగ్గర శీలం నాగేశ్వరరావు రాజుపేట యువకుని న్యూ జేపీ సూపర్ మార్కెట్ ను బుధవారం భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్



కటింగ్ చేసి అశేష జనాల మధ్యన ప్రారంభించారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యేకి పుష్పగుచ్చమిచ్చి శలువాతో ఘనంగా సత్కరించారు. రాముల వారి ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి , భీమవరపు వెంకటరెడ్డి బంబోతుల రాజీవ్, శీలం నాగేశ్వరరావు, శీలం సత్యనారాయణ శీలం కృష్ణ, శీలం శ్రీను, దేగల శ్రీరామ్ మూర్తి, సజ్జ సింహాచలం సజ్జ శ్రీనివాసరావు, శీలం సాయి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బత్తాయి రైతుల బాధలు వర్ణనాతీతం

## పెట్టుబడులు బారెడు, ఆదాయం మూరెడు

విపరీతంగా పెరిగిన బత్తాయి సాగు ఖర్చులు
నాడు టన్ను 50 వేలు ధర, నేడు 20000 ధర
బత్తాయి రైతుల ఆశలను వమ్ము చేసిన ధరలు
నడి సంద్రంలో బత్తాయి రైతు
ప్రభుత్వం ఆదుకుంటేనే రైతు మనుగడ అంటున్న బత్తాయి రైతులు







నేటి శుభోదయం (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు/వరికుంటపాడు): కరువు ప్రాంతంలో సిరులు కురిపిస్తూ రైతుకు వెన్నుదన్నుగా నిలిచిన బత్తాయి సాగు నేడు కుప్ప కూలిన ధరలతో రైతులను నడిసంద్రంలో నిలిపింది. వివరాల్లోకెళితే కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం, ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలాల్లో విస్తారంగా వందల ఎకరాల్లో రైతులు బత్తాయి సాగు చేస్తున్నారు. విపరీతంగా పెరిగిన వ్యవసాయ ఖర్చులు ఒకవైపు రైతును ఇబ్బంది పెడుతుంటే, సకాలంలో వర్షాలు పడక ప్రకృతి కూడా రైతుపై కక్ష కట్టినట్లు కనిపిస్తున్నది. పంట సాగు సమయంలో టన్ను 50 వేలు పైగా పలికిన బత్తాయి ధర నేడు గట్టిగా 20 నుంచి 25 వేలకు కూడా కొనే నాథుడు లేదని రైతులు వాపోతున్నారు. పంట సాగు ఖర్చు మాత్రం లెక్కకు మించి క్రమక్రమంగా పెరుగుతూ రైతుకు ఎనలేని భారంగా నిలిచిందని వారన్నారు. రైతు పరిస్థితి గాలిలో పెట్టిన దీపం వలె ఉన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడి తగ్గడం, రకరకాల వ్యాధులు రావడం, ముఖ్యంగా ధర లేకపోవడం ఈ మూడు కారణాలతో బత్తాయి రైతులు కోలుకునే పరిస్థితి లేదని అంటున్నారు.



### 50,000 ధర పలికితేనే రైతుకు గిట్టుబాటు

టన్ను బత్తాయి సుమారు 50వేల వరకు ధర పలికితేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని పలువురు రైతులు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధర 20,000 పలుకుతుందని, ఈ విధంగా చూస్తే రైతు తీవ్ర నష్టాలకు గురి కావడం ఖాయమని వారు అన్నారు. లక్షల్లో పంటకు పెట్టుబడి పెట్టి వేలల్లో తీసుకునే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వం రైతుకు అండగా నిలవాలి



లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి బత్తాయి పంట సాగు చేసిన రైతులు భారీగా ధరలు పడిపోవడంతో తీవ్ర నష్టాలకు గురవుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. బత్తాయి పంటను టన్ను 50 వేలకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికే ఒకవైపు పొగాకు, కంది, మినుము, పచ్చిశెనగ పంటలకు కూడా ధరలు లేవని మొత్తం మీద రైతాంగం అప్పుల పాలు కావడం ఖాయం అని వారంటున్నారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు
ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ (ప్రత్యేక ప్రతినిధి) : యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25




సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్




ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 20 వేల ఎకరాల వరకు 1630, 1010 వెరైటీ సాగు జరిగిందని, వీటి కొనుగోలు పట్ల మిల్లర్లు కొంత విముఖతతో ఉండటంతో పలు దఫాలు చర్చలు జరిపి మిల్లర్లను ఒప్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రవాణా సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, డిసిఓ గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'పది' ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ, ఏప్రిల్ 30, (నేటి శుభోదయం ): స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ మరోసారి తన నాణ్యత గల విద్యా ప్రమాణాలను నిరూపించు కుంది. బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో పరీక్షకు హాజరు అయిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసినారు. సాధారణ విద్యార్థులతో సాధించిన ఈ విజయం పాఠశాల స్థాయిని మరింత ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. టీచర్ల నిబద్ధత, విద్యార్థుల బాధ్యతాయుత ఆచరణ, సానుకూలమైన స్కూలు వాతావరణం ఈ విజయానికి కారణాలని తెలియజేసినారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ ఈ విజయం వారి ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని వారి ముందు అనంతమైన ఆకాశం ఉన్నదని వారి ఆశయాలు ఆలోచనలు ఆకాశాన్ని తాకేలా ఉండాలని లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ఆటంకాలను అధిగమించి ముందుకు సాగి విజయాన్ని సాధించాలని అలసత్వం వహించరాదని కోరినారు. ఇంతటిస్ఫూర్తిదాయకమైన విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లి దండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప రాణి, జి రమాదేవి, గీత, ఝాన్సీ, స్వాతి మహేశ్వరి, ప్రశాంతి, సత్య ప్రసాద్ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బోరంచ శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన పాలక మండలి ఏర్పాటు

### ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి,జిల్లా: మనూర్:ఏప్రిల్ 30,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్): మనూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామం లోని నల్ల పోచమ్మ తల్లి పాలక మండలి ప్రమాణస్వీకారం భాగంగా బుధవారం నాడు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి . పోచమ్మ తల్లి. దర్శనం చేసుకొని పూజ చేయడం జరిగింది. వేదపండితుల ఆశీస్సులతో అమ్మ వారికి అర్చన చెసి ఆశీస్సులు పొందిన్నారు.నూతన ఆలయ కమిటీ చేర్మెన్ గా బెల్లపురం మల్లయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నలుగురు పాలక మండలి సభ్యులు మరియు చేర్మెన్ తో సహా ప్రమాణస్వీకారం ఆలయ ఈఓ బాస్వరాజ్ స్వామి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ గార్ల పరివేక్షణలో ప్రమాణస్వీకరించి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో . బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు.మునూర్ కిషన్ పీసీసీ సభ్యులు. దిగాంబర్ రావు మాజీ ఎంపీపీ.లోకేష్ రెడ్డి యూత్ నాయకులు . దిగంబర రెడ్డి. బ్రహ్మానంద రెడ్డి ,రాజు మాజీ సర్పంచ్ లు.సంగన్న న్యాయవాది.సిద్ద రెడ్డి మాజీ ఎంపీటీసీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు., ధనరాజ్ పాటిల్,సంజీవ రెడ్డి. శేఖర్ రెడ్డి. మతిన్. మల్లన్న. సంతోష్ రెడ్డి. రాములు. వెంకటేశం. నర్సిములు, విష్ణువర్ధన్ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి.దీపక్ రెడ్డి.అఖిల్ రెడ్డి. బీరప్ప. ఆనంద్.పలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### కూసుమంచి మండలంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్,



### కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రివర్యులు పొంగులేటి



ఖమ్మం, కూసుమంచి, నేటి శుభోదయ (ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 35 మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలకు బాల్య వివాహాలపై, బాలల అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలి



### ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య - ఎంపీపీ గంగసాని లక్ష్మి ఎంఈఓ కరుణ కుమారి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలి అని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంఈఓ కరుణకుమారి లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల .పద్మజ అధ్యక్షతన మహిళా పోలీసులకి, ఎం పి హెచ్ లు, అంగన్వాడి కార్యకర్తలకి, ఆశా కార్యకర్తలు, వివో ఏలు లకు కిషోరి వికాసం ప్రోగ్రాం పై అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంపిపి గంగసాని లక్ష్మి, ఎంఈఓ కరుణ కుమారి లు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో కిశోర బాలికలకు గ్రామస్థాయిలో 5 గురు కమిటీ సభ్యులు కిశోర బాలికలను గుర్తించి 10 లేక 15 మందిని గ్రూపుగా చేసి వ్యక్తిగత పరిశుభ్రత, నైతిక విలువలు, ట్రాఫికింగ్, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ తెలియజేయాలని



# వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేయాలి

### ముస్లిం మైనారిటీల హక్కుల సాధన కోసం ఆర్పివి శాంతి ఉద్యమం

### రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ కార్యక్రమానికి మద్దతుగా భారీ మోటార్ సైకిల్ ర్యాలీ




ఖమ్మం,(నేటి శుభోదయ): కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం 2025 ను తీసుకువచ్చి ముస్లింల హక్కులను కాల రాసిందనీ రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు (ఆర్పివి ఫౌండర్ ) సయ్యద్ సాధిక్ అలి ఆరోపించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశానుసారం వారికి మద్దతుగా తన నిరసనను తమ సంస్థ చేపట్టిందని అన్నారు. ముస్లిం మైనార్టీల పట్ల వివక్షతను చూపుతూ ముస్లిం మైనార్టీలను విభజించి పాలించే నైజాన్ని కేంద్ర ప్రభుత్వం



అనేక ఏళ్లుగా ప్రదర్శిస్తూ వస్తుందని ఆయన ఆరోపించారు. ముస్లింల ఐక్యతను చాటుతూ మనమంతా హమ్ సబ్ ఏక్ హై అంటూ ముస్లిం యువత పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. కేంద్రం తీసుకు వచ్చిన నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ కార్యక్రమాలకు మద్దతుగా ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్ ప్రాంతంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా శాంతి యుత నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి పాదాల కింద స్వర్గం ఉందని ఖురాన్ గ్రంథం చెబుతుందని, ఇంటికి దీపం ఇల్లాలు అనే నానుడి వున్న నేపద్యంలో మాతృమూర్తికి సేవలు, సతీమణి పట్ల బాధ్యతలే తెలియని వారికి భారత దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజల బాధలు ఎలా తెలుస్తాయని ఆయన ప్రశ్నించారు. మతేతర రాజ్యంలో మంటలు రేపుతూ ప్రతినిత్యం మతాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతూ కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తూ రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ముస్లిం మైనార్టీల పట్ల చిన్నచూపు చూస్తూ పైశాచిక ఆనందం పొందుతుందన ఆయన ఆరోపించారు. ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, నల్ల చట్టాల రద్దు కోసం ఖమ్మం జిల్లా



కేంద్రం నుంచి ప్రారంభమైన తమ శాంతి మార్గ నిరసనను రాబోవు రోజుల్లో దేశ రాజధాని హస్తినలో గల జంతర్ మంతర్ ప్రాంతాన్ని ముట్టడించే వరకు విశ్రమించేది లేదని ఆయన హెచ్చరించారు. వక్ఫ్ భూములు ఏ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవి కావని, భారతదేశానికి స్వాతంత్రానికి ముందు ఆనాటి రాజులు దేవుడు మాన్యాల కోసం పీర్ల చావిడి, దర్గా, మసీదు నిర్మాణాల కోసం దాతలు ఇచ్చిన భూములను లాక్కునే హక్కు కానీ, అందులో చైర్మన్, సభ్యుల పేర్ల ద్వారా పదవుల రంగ ప్రవేశం చేసే హక్కు కానీ ఏ ఒక్కరికి లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ ఆలోచనను విరమించుకోవాలని లోక్ సభ, రాజ్యసభలో అమలు జరిపిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త ఉద్యమాలను గాంధేయ మార్గంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. తాను పిలుపునిస్తే తక్కువ ముస్లిం మైనార్టీ యువత స్వచ్ఛందంగా తరలి వచ్చారని, వారందరికీ తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి 9 గంటలకు నల్ల చట్టానికి నిరసనగా తమ తమ నివాస, వాణిజ్య సముదాయాలు వద్ద 10 నిమిషాల పాటు విద్యుత్ లైట్లను ఆర్పుతూ తెలిపే నిరసనకు మద్దతుగా బుధవారం ఖమ్మంలోని ఆర్పివి రాష్ట్ర కార్యాలయం వద్ద భారీ మోటార్ సైకిల్ ర్యాలీని జరిగింది. ముస్లిం మైనారిటీ యువత తమ కుడి చేతికి నల్ల బ్యాడ్జి ధరించి మోటారు సైకిల్ ర్యాలీలో పాల్గొనగా ఈ ర్యాలిని సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలీ ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఖమ్మం నగరంలో వరంగల్ క్రాస్ రోడ్స్ ను%శీ%చి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలి కాల్వ ఒడ్డు, మయూరిసెంటర్ పాత ఎల్ ఐ సి మీదుగా జడ్పీ సెంటర్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలు, ప్ల కార్డులు చేతబూని వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం బాధ్యులు డాక్టర్ నజీర్, రూరల్ మండలం నాయకులు హుస్సేన్, ఇబ్రహీం, సోను, యాకూబ్ పాషా, కుమార్, ఆరిఫ్ తండా హుసేన్, అన్వర్, అబ్దుల్ షాహిద్ షరీఫ్ మోను కాసిం కాజల్ భాష మదర్, 59వ డివిజన్ ఆయేషా



సిద్ధికి దానవాయిగూడెం నాయకులు రంజాన్ ఇబ్రహీం ఇష్తి కార్ ఆసిఫ్ అఫ్సర్, నాయుడుపేట ప్రాంత నాయకులు ఇబ్రహీం ఖాన్ అబ్బాస్ సోందు అజార్ ఖాసిం, తిమ్మాపురం మండలం నాయకులు సయ్యద్ ద్ బషీర్ , అక్సర్, సుభాన్ , గౌస్మియా మీరా, సైదా మల్సూర్,బాబు, షబ్బీర్, మీరా, బాబా, సైఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ని మించిన ఘనుడు రేవంత్

### మాటలు తప్ప చేతల్లో కనిపించని అభివృద్ధి

### ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో అభివృద్ధి ఎక్కడ?

### దేశంలో ఉగ్రవాదులకి మద్దతు రాష్ట్రంలో నిరంకుశ పాలన

### ఇది కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరు

### విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి ధ్వజం

### మాదకద్రవ్యాలకు నిలయంగా మారిన ఖమ్మం

### మంత్రుల అండతో పక్కదారి పడుతున్న నిజ నిజాలు

### జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆగ్రహం

ఖమ్మం, నేటి శుభోదయ (ప్రత్యేక ప్రతినిధి) : మాయమాటలు చెప్పి జనాలను మభ్యపెట్టడంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ను మించిపోయారని భారతీయ జనతా పార్టీ తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలోని హెూటల్ మినార్ గ్రాండ్ లో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కొటేశ్వర రావుతో కలిసి బుధవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగొలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పంటలను మద్దతు ధరకె కొనుగోలు చేసెందుకు కేంద్రం సిద్దంగా ఉన్నప్పటికి మిల్లర్లతో కుమ్మక్కై ధాన్యం కొనుగొలులో



కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఇద్దరు మొత్తం ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం కనుచూపు మేర కనిపించడంలేదని ఎద్దేవా చేశారు. ఇక ఇందిరమ్మ ఇల్లు అంటూ ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ నేతలే తమకు రాలేదంటూ ఆత్మహత్యా యత్నాలకు పాల్పడుతున్న సంఘటనలు సిగ్గుచేటుగా



కంపిస్తుందని, గత కొద్ది రొజుల క్రితం మాజీ ఎంపీపీ ఆత్మహత్యా యత్నానికి పాల్పడటమే అందుకు నిదర్శనమన్నారు. ఆడవాళ్లకు తులం బంగారం, పెంచన్లు పెంచుతామని ఇచ్చిన హామీ, రైతు కూలీలూ, ఆడపిల్లలు ఇల ఏ ఒక్కరికీ ఇచ్చిన హామిని అయినా పూర్తి స్థాయిలో నెరవెర్చారా అని ప్రశ్నిచారు. అతి తక్కువ కాలంలో ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చురకలు అంటించారు. పార్టీ కార్యక్రమాలకు ఢిల్లికి రాష్ట్ర ప్రజల సొమ్మును దొచి పెట్టడం ఇకనైన ఆపి ప్రజా సమస్యలు, ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని సుచించారు. అనంతరం జిల్లా అధక్షులు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాదుతూ జిల్లాలో విచ్చలవిడిగా మాధకద్రవ్యాల వినియోగం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గం లోని బోనకల్ మండలంలో గంజాయి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతోందని, రాజకీయాలకు తలొగ్గి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. అడప దడపా కిలో, రెండు కిలోల గంజాయిని పట్టుకుంటూ ఎక్సైజ్ శాఖ అధికారులు కాంగ్రెస్ పాలకుల అడుగులకు మడుగులు తొక్కుతున్నారని విమర్శించారు. జిల్లాలో రొజు రొజూకీ అరాచకాలు పెరిగిపోతున్నయని మంత్రుల అండతొనే ఈ కార్యకలాపలు జరుగుతున్నాయని ఆరోపించారు. 15 రోజుల క్రితం కిసాన్ మోర్చా



ఆధ్వర్యంలో వరి కల్లాలను సందర్శిస్తే రైతుల వేధన విస్తుపోయేదిగా ఉందని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కనీస స్పందన




లేకుండా పొయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఏడ్పిస్తే ఆ ఉసురు రాష్ట్రానికి తగులుతుందని, ఇకనైనా ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని సూచించారు.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

## బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 30, (నేటి శుభోదయ ): బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి మరియు శివ- కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారి ఇ బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, తూనికల కొలతలు అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి సభ విజయవంతంతో స్వామి వారిని దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభ కనీవినీ ఎరుగని రీతిలో లక్షలాది మందితో నిర్వహించారని,అది ప్రభంజనమని, తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే మరో ఘట్టమన్నారు. నభూతో.. నభవిష్యత్ మాదిరిగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ అటు పార్టీ శ్రేణుల్లోనూ.. ఇటు ప్రజల్లోనూ స్ఫూర్తి నింపిందని సభ సూపర్ సక్సెస్ కావటంతో స్వామి వారిని దర్శించుకుంన్నామని తెలియజేశారు.

# ప్రొటో కాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

### మా ఆదివాసి ఎమ్మెల్యేకి ఇంత అవమానం జరగటానికి కారణం ఎవరు...?

### ఎమ్మెల్యే షాడో గా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నది ఎవరు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వరావుపేట, ఏప్రిల్ 30, (నేటి శుభోదయ ): అశ్వరావుపేట నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఆదివాసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దమ్మపేట మండలం పూసుకుంట/కట్టుకూరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన భాగంగా మంగళవారం రోజు ఘోర అవమానం జరగటంపై ఆదివాసి సంఘాలు ఉలిక్కిపడ్డాయి. ఈ విషయంపై స్పందించిన ఆదివాసీ సంఘాలు స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా...? లేరనుకున్నారా...? అంటూ ఘాటు విమర్శలు కురిపించినప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయింది మంత్రి తుమ్మల నాగేశ్వరావు అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కోరుకొంటున్నారు సమర్థించటంపై కూడా పలు విమర్శలు సమర్థవంతంగా లేవంటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు దమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో గతంలో ద్రౌపతి ముర్మ కొంతవరకు అభివృద్ధి చేసినప్పటికీ ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం పట్ల (సుమారుగా 20 కిలో మీటర్లు) అభివృద్ధికి నోచుకో లేకపోయింది గిరిజన అభివృద్ధి సంస్థ కొంత మేరకు పలు సంస్థల నుంచి వాహనాలు గాని ఇతర ఇతర లోన్లు ఇప్పించడం వంటివి ఉచ్చరించినప్పటికీ అటవీ ప్రాంతం లో నైపుణ్యం లేకుండా పోవాల్సి వచ్చింది ఇదే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికీ స్థానిక సహచరుడికి తెలియపరచకుండా వచ్చి ఒక ప్రోగ్రాం బదులు వేరువేరు ప్రోగ్రాములు కావాలనే తప్పు దోవ పట్టించడంపై అనుమానాలు వర్షాం కురుస్తుంది కనీస మర్యాద కూడా ఇవ్వనీ స్థానిక ఎమ్మెల్యేకు ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నది ఎందుకు...? ఎవరి స్వలాభం కోసం....? నిజంగా అధికారులే మరిచారా...? లేక ఎవరైనా తప్పుదారి పట్టిస్తున్నారా...? ఇలాంటివి మరెన్నో ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి బయటికి వస్తున్నాయి. ఈ విషయంపై స్పందించి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సమయపాలన సమయస్ఫూర్తిని స్పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి అన్ని సంఘాల తరఫునుంచి తీవ్రవ ఉద్ధితం చేస్తామని ఆదివాసి సంఘం నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు, వాసం వెంకటేశ్వ రావు, సోయం రామ్మూర్తి, కారం బొజ్జి, వాసం పోలయ్య, తాళ్ల దుర్గయ్య, సున్నం నాగేంద్రరావు, వాడే వీరస్వామి, సోయాం వీరభద్రం, బండారు సూర్యనారాయణ, కత్రం స్వామి, వంక బాబురావు, స్వయం ముత్యాలు, తాటి శ్రీను, తాటి వెంకటేశ్వర్లు, జక్కం శ్రీను, గడ్డం వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ పామర్తి లీలావతి కి ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ అవార్డు







విజయవాడ ఏప్రిల్ 30 (అజయ్ నారగాని నేటి శుభోదయ): విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ పామర్తి లీలావతి కి ఇంటర్నేషనల్ ఎడ్యుకేషనల్ అవార్డు ను అందుకున్నారు. బుధవారం విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో వరల్డ్ వైడ్ ఫౌండేషన్ వారు ఇంటర్నేషనల్ సోషల్ అవార్డ్స్ సెర్మనీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఎంపిక చేసి సర్టిఫికెట్, మెడల్, ట్రోఫీలను అందచేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ మేనేజర్ ప్రతిభ్యా బహదూర్ అధ్యక్షత వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలనుండి ఎంపిక చేసిన ఇరవై మందికి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసారు. ముప్పై మందిని అవార్డు లు సర్టిఫికెట్ తో సత్కరించారు. ఈ సందర్భంగా విజయవాడ పాయకాపురం ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పామర్తి లీలావతికి ' బెస్ట్ ఎడ్యుకేషనల్ అవార్డ్' కు ఎంపిక చేసి అవార్డు, మెడల్, సర్టిఫికెట్ తో సత్కరించారు. 10 పోస్ట్ గ్రాడ్యుయేషన్స్ మరియు పీ హెచ్ డీ పూర్తి చేయడం అరుదైన విషయమని ముఖ్య అతిథి ప్రొఫెసర్ శిల్పా నాయక్ డాక్టర్ లీలావతిని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రొఫెసర్. జాకియా అఫ్రోజ్ సిద్దిఖి, ప్రొఫెసర్ శిల్పా నాయక్, ప్రొఫెసర్ అనస్ అజీజ్ ఖిర్మాని, హిందీ కవి డాక్టర్. మీన్ కేతన్ దాస్ లు హాజరై బహుమతి ప్రదానం చేసి విజేతలను అభినందించారు.

# పది ఫలితాలలో రెజొనెన్స్-శ్రీనగర్ విద్యార్థుల విజయకేతనం



ఖమ్మం, (నేటి శుభోదయ): స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 2024 - 25 సంవత్సరానికి గాను యస్.యస్.సి.ఫలితాలలో విద్యార్థులు అత్యద్భుత ప్రతిభను కనబరిచి 578 అత్యధిక మార్కులతో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ కాలనీ యందు యస్.యస్.సి. ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. యండి.సుమయ ఫిర్దౌస్, 578/600, డి.రుష్మిత, 577/600, బి.ప్రతిభ, 575/600, కె.గాయత్రి తన్విస, 574/600, యస్కె.అఫ్షర్, 573/600, డి.శ్రీవల్లి, 573/600, సిహెచ్.హాసిని, 572/600, కె.ప్రణవ్, 571/600లు సాధించారు. 550పైగా 15, 540పైగా 28, 520పైగా 40, 500పైగా 57తో పాటు అత్యధిక ఉత్తీర్ణత 100 శాతం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించి ఆశీర్వదించడం జరిగింది.



అభినందన కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన మరియు ఉత్తీర్ణులైన విద్యార్థులందరిని అభినందించి వారు భవిష్యత్తులో అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించి విజయ దుందుభి మోగించాలని ఆశీర్వదించి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో మంచి ప్రణాళికతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుతో పాటు ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా బోధన చేసిన్నట్లు తిరుగులేని విద్యాసంస్థగా నిలిచిందని తెలియజేసారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నూతన అవిష్కరణలు ముఖ్యంగా విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎస్ ఎస్ సి ఫలితాలలో సర్వజ్ఞ ప్రభంజనం




ఖమ్మం, (నేటి శుభోదయ): బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో ఖమ్మం పట్టణంలోని వీడీవోస్ కాలనీ లో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అద్వితీయ ప్రతిభ కనబరిచారు. ఉన్న అతి కొద్ది మంది విద్యార్థులలో పాఠశాల విద్యార్థిని అర్. వేద వందన 588/600, బి. తరుణ్ -580, జి. మేధాశ్రీ-569, వై. అనితర-566, పి. స్నిగ్ధ-562, డి. శుభాంగి-561, పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్ర కుమార్, కె నీలిమ విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు అందించిన ఉపాధ్యాయుల కృషిని కొని యాడారు. పాఠశాల డైరెక్టర్ ఆర్ వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతు విద్యార్థుల ప్రతిభను ప్రశంశిస్తూ విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలమెంట్ కోసం పాఠశాలకు ప్రాధాన్యతనిస్తూనే సహ పాఠ్య పాఠ్యేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధ తో అవకాశాలను కల్పిస్తామని తెలిపారు. అందువల్లే తమ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు క్రీడలు, సంగీతం, ఆటలు, పాటలు వంటితో పాటు అత్యుత్తమ ఐఐటి ఫౌండేషన్ తో తమ సర్వజ్ఞ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని తెలిపారు. ఈ విధంగా ఆల్ రౌండ్ డెవలమెంట్ తో అన్ని రంగాలలో సర్వజ్ఞ విద్యార్థులు ముందుంటున్నారని డైరెక్టర్స్ తెలిపారు. దీనికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

# పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ రెయిన్ స్కూల్ ప్రభంజనం

### డివిజన్ లోనే ప్రథమ స్థానం, జిల్లాలో రెండో స్థానం

### వాచేపల్లి భువన శ్రీకి 584 మార్కులు

### 9మందికి పైగా 500 మార్కులు -100 శాతం విద్యార్థులు పాస్



ఖమ్మం, కూసుమంచి,(నేటి శుభోదయ): పదో తరగతి ఫలితాల్లో గ్లోబల్ రెయిన్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. డివిజన్ లోనే ప్రథమ స్థానం, జిల్లాలో రెండో స్థానం నిలిచి సత్తా చాటింది. మా నిబద్ధత నిదర్శనం మాటలతో కాదు మా ప్రణాళికలతో నిలువుటద్దం చేతలతో అంటూ విజయదుందుభి మోగించింది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా, కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్



స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులైనారు. వాచేపల్లి భువన శ్రీకి(గట్టుసింగారం) 584 మార్కులు



సాధించింది. వరుసగా సీహెచ్ శ్రీజ 556(జీళ్ళచెరువు), వీ శిరీష 543(గట్టసింగారం), గార్లపాటి శివాణి 541(చౌటపల్లి), ఎండీ అస్మ షాగుప్త530(కూసుమంచి), ఎం కీర్తి 525(పోచారం), వీ చత్రపతి 523(కొత్త తండా),బీ శ్యామ్ 515(చేగొమ్మ), పీ ఉదయ్ 501(మంగళితండా) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన దగ్గరనుంచి విజయాల పరంపర కొనసాగుతుందన్నారు. ఈ ఘనత సాధించడానికి కారణం విద్యా ప్రణాళిక,ఉత్తమ ఉపాధ్యాయ బృందమన్నారు. విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# తెలంగాణ విద్యారణ్య హైస్కూల్ పది ఫలితాలలో విజయదుందుబి



ఖమ్మం, (నేటి శుభోదయ): స్థాపించిన కొద్ది సంవత్సరాలలోనే అసలు ఫెయిల్యూర్ అనే మాట లేకుండానే నూటికి నూరుపాళ్లు సామాన్య మైన విద్యార్థులను సైతం అన్ని విషయాలలో ఉన్నతంగా తీర్చిదిద్ది గతం లో మాదిరి గానే విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని , ఆత్మ విశ్వాసాన్ని అందరూ గర్వించే విధంగా బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షల్లో అన్ని ఫస్ట్ క్లాస్ లో సాధించిన విద్యార్థులకు డాక్టర్ శీలమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలం పాపారావు అభినందనలు తెలిపారు . అదేవిధంగా ఈ ఘనత సాధించినందుకు స్కూల్ కరెస్పాండెంట్ శీలం శ్రీవిద్యని , ప్రిన్సిపాల్ అఫ్జల్ ని , స్కూల్ ఉపాధ్యాయులను, స్టాఫ్ ను ప్రత్యేకంగా అభినందించి స్వీట్స్ అందరికీ పంచుతూ అన్నదాన్ని వ్యక్తం చేశారు .

# తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చి నా భూ భారతి కొత్త ఆర్ ఓ.ఆర్ చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి. (నేటి శుభోదయ): రాజేంద్రనగర్ డివిజన్ సర్కిల్ పరిధిలో తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూలర్ డెవలప్మెంట్ కార్యాలయం ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ వో ఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదా భాయ్ నామ వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి తహసిల్దార్ మరియు ఎమ్మార్వో గ్రామాల ప్రజలు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# మే డే ను విజయవంతం చేద్దాం

### కేశంపేట్ సిఐటి సభ్యులు పిలుపు - మేడే గోడ పత్రికలు ఆవిష్కరణ



కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట్ మండల సిఐటియు కన్వీనర్ బేరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మే డే గోడపత్రికలను బీసీ డబ్ల్యూ మరియు గ్రామపంచాయతీ కార్మికులు గోడ పత్రికను విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ డబ్ల్యూ అధ్యక్షులు పిల్లి రామస్వామి, ఉపాధ్యక్షులు వెంకటాపురం బాలరాజ్, కార్యదర్శి సోమరాజు, ప్రధాన కార్యదర్శి వేముల నర్వ నరసింహ, జనరల్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి అన్నగారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ లో అవాప ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది



మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): మణికొండ లోమణికొండ లో అవాప ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. నాలుగు చోట్ల ఈ కార్యక్రమం చేయడం జరిగింది. అవాప రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు అక్షయ తృతీయ ఒక్క విశేషాన్ని అందరికీ వివరించడం జరిగింది. అక్షయము అంటే శ్రేయస్సు, ఆశ , ఆనందం , విజయం ఎప్పటికీ తరిగిపోనిది అని అర్థం. తృతీయ అంటే చంద్రుని యొక్క మూడవ దశ అని అర్థం. అలాగే పురాణాల ప్రకారం ఈరోజు ఉన్నటువంటి ప్రాముఖ్యతను గురించి కూడా వివరించడం జరిగింది.



వ్యాసుడు అక్షయ తృతీయ రోజున మహాభారతాన్ని రచించడం మొదలుపెట్టాడు అని పురాణాల్లో ఉంది. గంగమ్మ తల్లి కూడా ఇదే రోజు దివి నుంచి భూమికి దిగి వచ్చింది. ఇలా మొదలుకొని ఎన్నో ఉదాహరణలు పురాణాల గురించి ఇక్కడికి విచ్చేసినటువంటి ప్రజలకు శ్రీధర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవపా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు స్రవంతి, చైతన్య , ప్రణీత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# 10వ తరగతి ఫలితాల్లో నారాయణ స్కూల్స్ ఖమ్మం అద్భుతమైన విజయం



ఖమ్మం,(నేటి శుభోదయ): 10వ తరగతి ఫలితాల ప్రకటనతో నారాయణ స్కూల్స్ విద్యాపరంగా మరో మైలురాయిని ప్రకటించడం గర్వంగా ఉంది . ఓ ఎన్ సి ఎస్ కవిరాజ్ నగర్ విద్యార్థి సాహు సాయి శ్రీ వర్ధన్ హాల్ టికెట్ నెంబర్ 2531104412 473/500 , ఇ ఎన్ సి ఎస్ జమ్మిబండ విద్యార్థి శంకర్ నందన్ సర్వదేవభట్ల హాల్ టికెట్ నెంబర్ 2531100548 570/600 , షేక్ రుక్త హాల్ టికెట్ నెంబర్ 2531100714 569/600 సాధించారు . రెండు బ్రాంచ్‌లు 100 శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించాయి. 95 శాతం పైగా విద్యార్థులు 500 కు పై మార్కులు సాధించారు . విద్యార్థులు , ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ యొక్క కృషి , అంకితభావం నిబద్ధతను ప్రదర్శించాయి . ఈ విజయాన్ని సాధ్యం చేసిన వారి అవిశ్రాంత కృషి మరియు జట్టు కృషికి నారాయణ స్కూల్స్ ఏజీఎం రాంకీ అభినందించారు . యాజమాన్యం అందరు విద్యార్థులు , ఉపాధ్యాయులు తల్లిదండ్రులను అభినందించింది . ఇంత అద్భుతమైన ఫలితాలతో, నారాయణ ఖమ్మం జిల్లాలో విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్నేన్నారు . ఈ అద్భుతమైన ఫలితాలను ఆర్ ఐ క్రాంతి , కోఆర్డినేటర్ ప్రవీణ్ , ప్రిన్సిపాల్ అమల రేఖ , ఏ డి లు మాధవరావు , షరీఫ్ అభినందించారు . ఈ అత్యుత్తమ పనితీరు నారాయణ ఫలితాల ఆధారిత బోధనా పద్ధతి , స్థిరమైన విద్యా మద్దతు, విద్యార్థి - కేంద్రీకృత వ్యూహాలకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు . మా విద్యార్థులు ఉత్తీర్ణులవ్వడమే కాకుండా అద్భుతమైన గ్రేడ్‌లను కూడా సాధించారు , సంస్థకు కీర్తిని తెచ్చిపెట్టారు .

# టెన్త్ ఫలితాలో మణికొండ హై స్కూల్ ప్రభంజనం

### అభినందనలు తెలిపిన రామకృష్ణ రెడ్డి






మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): బుధవారం మన రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి ఫలితాలు విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాస్ అయినట్లు గణాంకాలు చెబుతున్నాయని మాజీ కౌన్సిలర్ కె రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాలు రిలీజ్ కావడంతో మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. స్కూల్ ప్రథమ స్థానంలో రేష్మా 544 సాధించి స్కూల్ మొదటి ర్యాంక్, ద్వితీయ స్థానంలో స్వాతి 539, తృతీయ స్థానంలో సాయి ప్రియా 535 మార్కులు సాధించారు. మొత్తం 8 మంది విద్యార్థులు 500 గా మార్కులు సాధించరు. 490 ఆపైన 15 మంది విద్యార్థులు మార్కులు, ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు నేడు పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఫ్లోర్ లీడర్ స్వీట్లు తినిపించి







అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్, లక్ష్మి శ్రీ, నాయకులు శ్రవణ్ కుమార్ ,భారత్ రెడ్డి, చంద్రశేఖర్, శివగంగా, మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సంప్రదాయ వస్త్రాలతో హెూమంలో లక్ష్మన్నగారి లక్ష్మ రెడ్డి

## మీర్పేట్ కార్పొరేషన్ ఆర్ఎన్ రెడ్డి ఆలయంలో పూజలు



జల్ పల్లి ప్రతినిధి. (నేటి శుభోదయ): మీర్, పేట్ కార్పొరేషన్ ఆర్ఎన్ రెడ్డి నగర్ సాయిబాబా దేవాలయంలో జరిగిన శ్రీ అభయాంజనేయ, పార్వతి రామాలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



హెూమం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో సంప్రదాయ వస్త్రాలతో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... ప్రతి కాలనీలో బడి, గుడి తప్పని సరిగా ఉండాలని ఆకాంక్షించారు. హిందూ సంప్రదాయాల వల్ల ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. సంస్కృతి, సంప్రదాయ విలువలను భవిష్యత్ తరాలకు అందించాలని వేదపండితులను కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ మణికొండ సమస్యలు తెలుసుకోవడానికి

## భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు ప్రజాబిప్రాయ సేకరణ



మణికొండ ప్రతినిధి. ((నేటి శుభోదయ): గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు ప్రజాబిప్రాయ సేకరణ గావిస్తూ గత 22 ఏప్రిల్ మంగళవారం రోజున సెక్రటేరియట్ కాలనీ అంతర్గత వీది నంబర్ 8 లో గల నందనా రెసిడెన్సీ ముందు ప్రధాన సమస్యగా ఎల్.టీ విద్యుత్ వైర్లు చేతికందే విధంగా వెలాడడం వలన ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఎంతైనా ఉన్నదని అందుకు ప్రత్యక్షముగా ఊర పిచ్చుకలు రోజూ చనిపోతున్నావని బాధపడుతూ తెలిపిన విషయాన్ని వెంటనే సంబంధిత అధికారి అసిస్టెంట్ ఇంజనీర్ కు ఫోన్ ద్వారా తెలియ చేయడం, అతను సానుకూలంగా స్పందించి నేడు అట్టి వైర్ లను సరిచేయించే విషయమై విద్యుత్శక్తి సరఫరాను ఆపి పని మొదలు పెట్టిన దరిమిలా స్థానిక ప్రజల తరపున విద్యుత్శక్తి అధికారులకు భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున ధన్యవాదములు తెలుపడమైనది.

# ఎస్ఎస్సి ఫలితాల్లో " త్రివేణి" హవా



ఖమ్మం,(నేటి శుభోదయ): బుధవారం టిఎస్ ఎస్ ఎస్ సి - 25 ఫలితాలలో త్రివేణి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ప్రగతి ఫలాల తెలంగాణలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పత్రికకు ఓ ప్రకటనను





విడుదల చేశారు. త్రివేణి అన్ని బ్రాంచీలలో గల తమ విద్యార్థులు ఎస్ఎస్ సి లో 600 మార్కులకు గానూ 593 మార్కులు సాధించి టాప్ ప్లేస్లో నిలిచారని తెలిపారు. అలాగే వరుసగా 593, 590,587,587,587, 586, 586, 586,586, 584, 583,583, 583, 582, 582, 581, 581, 581, 581, 580, 580, 580, వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది త్రివేణి. 570మార్కులకు పైగా 61మంది విద్యార్థులు, 550 మార్కులకు పైగా 200మంది, 500లకు పైగా మార్కులను 686మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. గతంలో గ్రేడుల విధానంలోనైనా, నేడు మార్కులు గ్రేడుల విధానంలోనైనా త్రివేణికి తిరుగులేదని తెలిపారు. అలాగే అత్యధిక బ్రాంచీలలో 100 శాతం పాస్పర్సంటేజ్తో మరోసారి తెలంగాణ నెం.వన్ గా త్రివేణి నిలిచిందని తెలిపారు. ఇన్ని విజయాలకు కారణం మారే తరానికి, మారే



విద్యావిధానాలకు అనుగుణంగానూ, నేటి పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యాప్రణాళికలను రూపొందించి తదనుగుణంగా విద్యనందిస్తున్నామని తెలిపారు. అలాగే తమ విద్యాసంస్థలో అనుభవం, అంకితభావం గల బోధనా సిబ్బంది ఉండటం వలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఎస్ ఎస్ సి లో టాప్గ్రేడ్ల సాధనకే పరిమితంకాక, ఐఐటి, నీట్, జేఈఈ, ఎన్ టిఎస్ఈ, ఒలింపియాడ్ లో విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని, వారి ఉజ్వల భవితకు నిరంతరం కృషిచేస్తుందని తెలిపారు. ఈ విజయాలు హైదరాబాద్, ఖమ్మం, కొత్తగూడెంలలో గల తమ బ్రాంచీల నుండి సాధించామని ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి లో విజయం సాధించిన విద్యార్థులకు, ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు, బోధన, బోధనేతర సిబ్బందికి తమ శుభాభి నందనలను తెలిపారు.

# చందనగర్ భవాని కాలనీలో గల శ్రీ వైష్ణవి కాలేజీలో సప్లమెంటరీ ఎగ్జామ్ ఫీజు తీసుకోకుండా విద్యార్థులను తీవ్రయిబ్బందులకు గురించేస్తున్న యాజమాన్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి. (నేటి శుభోదయ): పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ ఎగ్జామ్ రాసేందుకు చివరి రోజు కావడంతో ఫీజు మొత్తం చెల్లిస్తే తప్ప సప్లిమెంటరీ ఫీజులు తీసుకోబంటు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీలో గల శ్రీ వైష్ణవి కాలేజీలో యాజమాన్యం విద్యార్థులు వారి తల్లిదండ్రుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని భవాని కాలనీ లో ఉన్న శ్రీ వైష్ణవి కాలేజ్ మొండి వైఖరి నిర్లక్ష్యం మూడు గంటలగా సప్లమెంటరీ ఎగ్జామ్ ఫీజు తీసుకోకుండా విద్యార్థులను ఎన్ని రోజులు నిలబెట్టి కాలయాపన చేస్తున్న వైష్ణవి కాలేజ్ యజమాన్యం కాలేజ్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ఆందోళన సప్లమెంటరీ ఫీజు ఆఖరి తేదీ కావడంతో పూర్తిగా ఫీజులు చెల్లించాలని విద్యార్థులను వేధిస్తున్న కాలేజ్ యజమాన్యం. డబ్బుకిస్తున్న ప్రాధాన్యత విద్యార్థుల భవిష్యత్తు పట్ల శ్రీ వైష్ణవి కాలేజ్ యాజమాన్యం వ్యవహరించడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ నిర్వాహకుల పట్ల పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఈ సర్దార్ వల్ల వారు హెచ్చరించారు. సప్లిమెంటరీ సమయం కూడా ముగిసిన ఫీజులు తీసుకోకుండా తమ పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్న శ్రీ వైష్ణవి కాలేజీ లాంటి విద్యా సంస్థలకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఈ విషయాన్ని ఇప్పటికే రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ నాయక్ తెలిపారు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. అవసరం అయితే శ్రీ వైష్ణవి కాలేజ్ యొక్క అనుమతులు రద్దు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కాలేజీ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

## మార లక్ష్మణ్ సోదరుడి.కూతురి నిశ్చితార్థ.వేడుకలో పాల్గొన్న

## ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్

## సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 30 (నేటి శు భోదయ):మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని. అక్షయ.పంక్షన్ హాలో జరిగిన.ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్.నాయకుడు.మార లక్ష్మణ్. సోదరుడి. కూతురు.నిశ్చితార్థ. వేడుకలోపాల్గొన్న. ఆరుట్ల.మాజీ ఎంపీటీసీకావాలి.శ్రీనివాస్. ముదిరాజ్. ఇబ్రహీంపట్నం. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ.సీనియర్.నాయకుడు.మాధగోని. జంగయ్య.గౌడ్.ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ. గ్రామశాఖ. అధ్యక్షుడు.రావుల.భాష ఆరుట్లగ్రామఎస్సీ సెల్.అధ్యక్షుడు. ఇందిరమ్మ. కమిటీ.సభ్యుడు. కంబాల. పల్లి.బుగ్గరాములు.కార్యదర్శి.దాసరమోని.రమేష్.ముదిరాజ్. ఉపాధ్యక్షుడు. తలారి.కృష్ణ.ముదిరాజ్. మంచాల.మండలం.వైయస్.అర్.యువసేన నాయకుడు.లొంగరి యాదగిరి. కోరే.శ్రీనివాస్. మార. యాదయ్య.చిందం. యాదయ్య. చిందం.ఐలయ్య. తదితరులు. పాల్గొన్నారు

# కర్రెగుట్టలపై కానరాని జాడ డైవెర్షన్ ప్లాన్ సక్సెస్!?

ఖమ్మం,(నేటి శుభోదయ): మావోయిస్టులు, భద్రతాబలగాల మధ్య పోరు ఉత్కంఠగా మారింది. 'బచావో కర్రె గుట్టలు' పేరిట తెలంగాణ, ఏపీ, ఛత్తీష్ గఢ్, కేంద్ర బలగాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కీలక మలుపులు తిరుగుతోంది. వేల సంఖ్యలో బలగాలు కర్రెగుట్టను జల్లెడపడుతున్నాయని, డ్రోన్ల సహాయంతో మావోయిస్టులను గుర్తించినట్లు ప్రకటించాయి. అంతేకాదు 30 మందికి పైగా హతమార్చినట్లు మిలటరీ బలగాలు వెల్లడించాయి. కానీ ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారం లేకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రభుత్వ ఎత్తుకు పై ఎత్తులు

ఈ మేరకు బలగాలను డైవెర్ట్ చేసేందుకు మావోయిస్టులు కర్రె గుట్టను పావుగా వాడుకున్నట్లు తెలుస్తోంది. కర్రెగుట్ట ఆపరేషన్ డ్రామాతో అగ్రనేతలంగా సేఫ్జోన్లకు వెళ్లిపోయినట్లు చర్చనడుస్తోంది. ఆపరేషన్ మొదలై 9 రోజులు గడుస్తున్నా కర్రె గుట్టలపై నక్సలైట్ల జాడ కానరాకపోవడంపై ఇందుకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ఈ డైవెర్షన్ మైండ్ గేమ్ ఆడిన మావోయిస్టులు ప్రస్తుతం ఉత్తర దండకారణ్యంపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో బీజేపీ ప్రభుత్వం దూకుడు పెంచగా ఇప్పటికే మావోయిస్టు పార్టీ అగ్రనాయకులను కోల్పోయి భారీగా నష్టపోయింది. దీంతో ఎలాగైనా పార్టీ కేడర్ను కాపాడుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వ ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ తప్పించుకుంటోంది. ఇందులో భాగంగానే కొత్త ప్రాంతాలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

### పార్టీ ఉనికే లక్ష్యంగా సేఫ్ జోన్లకు

మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సానుకూల ప్రకటన చేయట్లేదు. దీంతో పార్టీ ఉనికే లక్ష్యంగా సరిహద్దులు దాటి మావోయిస్టులు సేఫ్ జోన్లకు వెళు _న్నట్లు తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ, బస్తర్, ఏఓబీ తర్వాత నాలుగో గెరిల్లా జోన్గా కర్ణాటక -కేరళ-తమిళనాడు సరిహద్దు అటవీ ప్రాంతాన్ని మావోయిస్టు పార్టీ 2011లో ప్రకటించింది. 2014 వరకు ఈ జోన్లో పొలిటికల్ మిలిటరీ క్యాంపెయిన్ మొదలుపెట్టింది. కానీ అక్కడ ఊహించిన ఫలితాలు లేకపోగా అగ్రనాయత్వాన్ని కోల్పోయింది. కొంతమంది లొంగిపోవడం, కాల్పుల్లో మరణించడం జరిగింది. ఆ తర్వాత మధ్యప్రదేశ్-మహారాష్ట్ర- ఛత్తీస్గఢ్ సరిహద్దు ప్రాంతాన్ని గెరిల్లా జోన్-5గా 2015లో ప్రకటించింది. కానీ ఇక్కడ కూడా ఆశించిన రిజల్ట్ లేకపోవడంతో ఇప్పుడు కొత్త ప్రాతంలోకి తరలివెళ్తున్నట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలోని కన్నూరు, కోజికోడ్, వయనాడ్ జిల్లా అటవీ ప్రాంతాలు మావోయిస్టులకు షెల్టర్ జోన్లుగా మారాయని నిఘా వర్గాల అంచనా వేస్తున్నాయి. తెలంగాణకు చెందిన గణేశ్ ఆలియాస్ పాక హనుమంతు పార్టీ కార్యక్రమాలు నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే మరికొంతమంది మహారాష్ట్ర గోండియా, మధ్యప్రదేశ్లో బాల్ఘాట్, ఛత్తీస్గఢ్లో రాజ్నంద్గావ్ జిల్లాలకు తరలివెళ్లినట్లు అంచనా వేస్తున్నారు. కన్హా నేషనల్ పార్క్, భరాన్దేవ్ టైగర్ రిజర్వ్, అమర్కంటక్ అడవులు కూడా మావోయిస్టులకు ఆశ్రయం ఇస్తున్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతి పరులు ఉన్నారని, వారి సహకారంతో పార్టీ కార్యక్రమాలు మొదలుపెడుతున్నారనే సమాచారంతో బలగాలు నిఘా పెడుతున్నాయి. మరికొంతమంది మావోయిస్టులు జార?ండ్, బీహార్- బెంగాల్ మీదుగా వివిధ మార్గాల్లో విదేశాలకు తరలివెళ్తున్నారనే సమాచారం కూడా ఉంది.

# సేఫ్జోన్లకు మావోయిస్టులు



# జిల్లా స్థాయి నీరు, పారిశుద్ధ్య మిషన్ సమీక్షా సమావేశం నిర్వహించిన స్థానిక సంస్థలు

## అదనపు కలెక్టర్ విద్యా చందన.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 30, (నేటి శుభోదయ): జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ సమీక్ష సమావేశం ను బుధవారం ఐడిఓసి కార్యాలయం డి ఆర్ డి ఓ కార్యాలయం నందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నీరు మరియు పారిశుద్ధ్య అమలు, మరుగుదొడ్ల నిర్మాణం మరియు వినియోగం, ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ





కార్యక్రమాల ద్వారా వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఎద్దటి లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాల పెంపొందించేందుకు గాను జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు మరియు రైతు వేదికలు అన్నిటిలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఉపాధి హామీ పనులు జరుగు ప్రదేశాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటు లో ఉంచాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు మరియు విద్యుదీకరణ పనులు త్వరితను పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరియు ఆసుపత్రుల్లో మహిళలు, గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలకు శానిటేషన్, పారిశుధ్యం పై అవగాహన కల్పించాలన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాల నందు ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు మరియు పాఠశాల విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాల సేకరణ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు పాఠశాలలలో ఇన్సులిన్ ప్లాంట్స్, తులసి, లెమన్ గ్రాస్, తిప్పతీగ తదితర ఔషధ మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి ఒక్క రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పౌండ్స్ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఫామ్ పౌండ్స్ నిర్మాణం ఉచితంగా నిర్మించవచ్చు అన్నారు. భూగర్భ జలాలు పెంపొందించడం కోసం ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు తప్పనిసరి అన్నారు. ఈ సంవత్సరం కనీసం 10,000 ఫామ్ పౌండ్స్ నిర్మించడమే లక్ష్యం అన్నారు. రైతు వేదికలలో ఇంకుడు గుంతలతో పాటు ప్లాంటేషన్ చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలోని ఆసుపత్రులు మరియు పంచాయతీలలో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, భూగర్భ జలాల అభివృద్ధి శాఖ ఏడి రమేష్, ఇరిగేషన్ ఈఈ అర్జున్ రావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 18 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం,(నేటి శుభోదయ): దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో ఏప్రిల్ నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందుతున్న





18 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఏప్రిల్ నెలలో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డాక్టర్ జి. పద్మావతి, ఎస్.ఆర్. అండ్ బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే. దమయంతి, ఈఈ ఆర్ అండ్ బీ సత్తుపల్లి



కార్యాలయంలో అసిస్టెంట్ టెక్నికల్ అధికారిగా పని చేస్తున్న జి. వేంకటేశ్వర్ రావు, వైద్యారోగ్య శాఖలో మంచుకొండ పిహెచ్సి నందు ల్యాబ్ టెక్నికల్ గ్రేడ్ 2 అధికారిగా పనిచేస్తున్న మహమ్మద్ ఖాజా మునీరుద్దిన్, పెద్దగోపతి పిహెచ్సి నందు ఎంపిహెచ్ఎస్ గా పనిచేస్తున్న పారుపల్లి సుజాత, వైరా ఏరియా ఆసుపత్రి నందు జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఏ. శ్యామ్ లాల్, ఖమ్మం జిల్లా ఆసుపత్రి నందు నర్సింగ్ సూపరింటెండెంట్ గా పని చేస్తున్న ఎన్. అంతోనమ్మ, పంచాయతీరాజ్ శాఖలో ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ నందు సేవక్ గా పనిచేస్తున్న మహమ్మద్ అబ్దుల్ గని, ముదిగొండ ఎంపీడీవో కార్యాలయంలో ఓఎస్ గా పనిచేస్తున్న మహమ్మద్ యూసఫ్, ఎన్కూరు ఎంపీడీవో గా పని చేస్తున్న ఎస్.రమేష్ , మధిర ఎంపీపీ కార్యాలయంలో స్వీపర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు, సత్తుపల్లి తహసిల్దార్ గా పని చేస్తున్న యోగేశ్వర రావు, ఎస్సీ అభివృద్ధి శాఖలోని సత్తుపల్లి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారిగా పని చేస్తున్న పి. లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ. సోమశేఖర శర్మ, గిరిజన శాఖలో ఉసిరికాయలపల్లి ఏహెచ్ఎస్ లో ఎస్ఎ పనిచేస్తున్న ఎస్. నాగేశ్వర్ రావు, తిరుమలాయపాలెంలో కుక్ గా పనిచేస్తున్న బానోత్ బాబి, పశు



సంవర్ధక శాఖలో జాయింట్ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ కే.వెంకట నారాయణ, సంక్షేమ శాఖలో సత్తుపల్లి సిడిపిఓగా పనిచేస్తున్న కనకదుర్గ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి విరమణ పొందుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలలో మంచి మార్పు తీసుకుని వచ్చారని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రత్యేక శ్రద్ధతో ప్రతి పిల్లవాడికినాణ్యమైన విద్య, భోజనం, అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ పిల్లల తల్లి దండ్రులకు జవాబుదారీతనంతో ఉంటూ విప్లవాత్మకమైన మార్పు ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకొని వచ్చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ బాగా పని చేశారని కలెక్టర్ ప్రశంసించారు. నేడు పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పదవి విరమణ పొందుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యాక్టర్ జి. పద్మావతి మాట్లాడుతూ ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాలలోనే చదువుకొని అదే కళాశాలకు ప్రిన్సిపాల్ గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ గా తనకు జిల్లా కలెక్టర్లు సంపూర్ణ సహకారం అందించారని తెలిపారు. పదవి విరమణ పొందిన తర్వాత కూడా కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. పదవి విరమణ పొందుతున్న జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సోమశేఖర శర్మ మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయుని గా తన కెరియర్ ప్రారంభించానని, జూనియర్, సీనియర్ లెక్చరర్ గా చేసి, జిల్లా విద్యా శాఖ అధికారిగా పనిచేశానన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ పని చేయడం జరిగిందని, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, డిప్యూటేషన్ వంటివి పకడ్బందీగా చేపట్టామని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో విద్యా శాఖలో అనేక మంచి కార్యక్రమాలు తీసుకున్నామని, పేద విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా ప్రత్యేక ల్యాబ్స్ ఏర్పాటు, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు కిచెన్ గార్డెన్స్ ల పెంపుదల, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచేందుకు జిల్లా అధికారులచే తనిఖీ చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. పదవి విరమణ తర్వాత విద్యాశాఖకు అవసరమైనప్పుడు తన సహకారం అందజేస్తానని తెలిపారు. పదవి విరమణ పొందుతున్న సత్తుపల్లి తహసిల్దార్ యోగేశ్వర్ రావు మాట్లాడుతూ 1987లో మొదటిసారి ఉద్యోగంలో జాయిన్ అయ్యానని, 2008 లో రివార్డు తీసుకున్నానని అన్నారు. పదవి విరమణ పొందుతున్న వైరా ఆసుపత్రి జూనియర్ అసిస్టెంట్ ఏ.శ్యామ్ లాల్ మాట్లాడుతూ 1981 లో ఉద్యోగంలో చేరానని, 45 సంవత్సరాల సర్వీస్ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చాలా కష్ట పడేవారని, ఆ రోజులలో ప్రభుత్వ వైద్యం మాత్రమే అందుబాటులో ఉండేదని, అధికంగాకేసులు వచ్చినప్పటికీ విసుగు చెందకుండా మంచి సేవలు అందించే వారని, వారితో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందని అన్నారు. డిసిహెచ్ఎస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సజావుగా పనులు జరిగాయని, ఉద్యోగు లను ప్రోత్సహిస్తూ చేసే పనికి ఎప్పటి కప్పుడు ప్రశంసిస్తూ ఉత్సాహంగా పనిచేసేలా చేశారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిడి సోషల్ వెల్ఫర్ కె. సత్యనారాయణ, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, కలెక్టరేట్ ఏవో అరుణ, సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సి 2024-25 ఫలితాల్లో
# నూటికి నూరు శాతం సాధించిన సెయింట్ జోసెఫ్
### అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి,ఏప్రిల్ 30, ( నేటి శుభోదయ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదలైన తెలంగాణ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ విద్యార్థిని విద్యార్థులు సంచలనం సృష్టించారు 500 పైగా మార్కులను 40 మంది పైగా విద్యార్థులు సాధించారు అంతేకాకుండా ఆఫర్ అహ్మద్ 581 / 600 పాఠశాల టాపర్ నిలిచాడు. ఈ విజయంతో గతం కంటే గొప్పగా అందరికన్నా మిన్నగా అన్నట్టుగా నిలిచింది సెయింట్ జోసెఫ్ పాఠశాలఈ అద్భుతమైన విజయం మా విద్యార్థుల కృషి సంకల్పం అంకితభావం, మా ఉపాధ్యాయుల అవిశ్రాంత కృషి తల్లిదండ్రుల నిరంతర మద్దతు ఈ విజయం ఒక ప్రతిబింబం, అత్యాధునిక విద్యా విధానాలు అత్యుత్తమ అకాడమిక్ ప్రోగ్రాం ఈ సంచలనాలకు మూలమని ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.




## పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన నిరుపేద ఆణిముత్యం



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్30(నేటి శుభోదయ): అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదంటారు ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన విద్యార్థి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణేష్ నగర్ లో చదువు అభ్యసి అభ్యసిస్తున్న పాపి శెట్టి కార్తీక్ 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. అది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో నేర్చుకున్న విద్యాబుద్ధులతో ఇంతటి ఘనతను సాధించిన కార్తీక్ ను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు వీరికి తోడు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ నాయక్




సైతం కార్తీక్ ను ప్రత్యేకంగా అభినందించి కొనియాడారు. చదువుకోవాలి ఎలాగైనా ఉత్తమ మార్కులు సాధించాలన్న లక్ష్యం వృద్ధ విద్యార్థుల్లో ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని ఎంఈఓ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఆ విద్యార్థికి ఇంటి సమస్యలు, దరిద్రత, నిరుపేద కుటుంబంలో పుట్టిన అలాంటి సమస్యలను తన చదువు మీద భారం పడకుండా కేవలం ఉన్నత మార్కులు సాధించాలని లక్ష్యంతోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన విద్యాబుద్ధులను సక్రమంగా నేర్చుకొని మొన్న జరిగిన టెన్త్ ఫలితాల్లో మంచి మార్కులను సాధించినట్లు కార్తీక్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. చదువుకు పేదరికం ఎప్పుడు రాకూడదని అయినా చాలామంది పేదరికం ని అడ్డుపెట్టుకొని చదువులో వెనుకబడి పోతూ ఉంటారని అలా చేయకుండా చదువులో రాణించాలన్న ఆసక్తి ఉంటే ఎవరైనా అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ఈ సందర్భంగా కార్తీక్ పేర్కొన్నారు. చదువుకు పేదరికం అడ్డు రాకూడదు అన్న తనలోని దృఢ సంకల్పమే తాను అత్యధిక మార్కులు సాధించడానికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడమే తన ముందున్న లక్ష్యం అని కార్తీక్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్యలో చురుకుగా రాణిస్తున్న విద్యార్థులకు తమ తరపునుంచి ఎన్నటికీ ప్రోత్సాహం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కార్తీక్ ఉన్నత చదువులు చదివితే తమకు తోచిన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం,(నేటి శుభోదయ): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం కొదుమూరులో జరిగిన కన్నేటి సురేష్ వివాహానికి, ఖమ్మం నియోజకవర్గం మేకల బిక్షమయ్య నగర్ లోని ఎంబి గార్డెన్స్ , పాలేరు నియోజకవర్గం వెంకటగిరి క్రాస్ రోడ్డులోని శ్రీ హర్ష కన్వెన్షన్, దానవాయి గూడెంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్, కస్నా తండాలో తెల్లబోయిన రత్నాకర్ వివాహ వేడుకకు, రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు అదేవిధంగా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.





# రాజేంద్రనగర్‌లో పెళ్లి సందడి
### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి. (నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పాలు వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు కోడిగంటి . చంద్రారెడ్డి, ఆర్. గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, బండి గోపాల్ యాదవ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, నీరటి రాజు ముదిరాజ్, సంతోష్ గౌడ్, ఆనెగొని శ్రీకాంత్ గౌడ్, విఠల్ నాథ్ గౌడ్ తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నూతన వధూవరులు ఆనందంగా, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు.



## పది ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ వైష్ణవి




ఆమనగల్లు (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రోజు పదవ తరగతి పరీక్షా ఫలితాలు విడుదల చేయడం జరిగింది.ఆమనగల్లు మండల పరిధిలో 547 మంది విద్యార్థులకు గానూ 453 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొదటి స్థానంలో శ్రీవైష్ణవి 567/600 వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాల, రెండవ స్థానంలో వి.లహరిక 561/600 బ్రిలియంట్ గ్రామర్ ఉన్నత పాఠశాల,మూడవ స్థానంలో ఎస్.ఆసిన్ 557/600 కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు.మండల స్థాయిలో మొదటి మూడు స్థాయిలలో ఉత్తీర్ణత సాధించారు.మండలము మొత్తం 82.81 % శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.వివేక విద్యా భారతి పాఠశాలకు చెందిన శ్రీ వైష్ణవి పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చటంతో యాజమాన్యం సత్కరించారు.

## మావోయిస్టుల ఇలాఖా లో రేపరెపరాడిన త్రివర్ణ పతాకం



చింతూరు,(నేటి శుభోదయ): చతిస్గడ్ లో మావోయిజంపై జరిగిన అతిపెద్ద పోరాటంలో భద్రత దళాలు మరో పెద్ద విజయాన్ని సాధించాయి. చతిస్గడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న బలమైన కోట అయిన కర్రెగుట్ట స్వాధీనం చేసుకొని కొండపై భద్రతాళాలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. దేశంలో మావోయిజంపై ఇప్పటివరకు తీసుకున్న అతిపెద్ద చర్య లో మొదటిది. ఈ చర్యల్లో భద్రతా దళాలు 9 రోజులుగా ఎర్రదండు కు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్నాయి. ఇప్పుడు చివరి దశలో ఉందని పేర్కొంటున్నారు. మావోయిస్టులను అంతమొందించడానికి 10 నుండి 12,000 మంది సైనికులు చేరి కర్రెగుట్టను స్వాధీనం చేసుకున్నారు. టాప్ క్యాడర్ మావోయిస్టు నాయకులతో సహా వందలాదిమంది మావోయిస్టులను నిర్మూలించి వారి బంకర్లన్నిటిని కూల్చేయాలని భద్రత దళాలు సంకల్పించారు. గత మంగళవారమే కర్రెగుట్టను స్వాధీనం చేసుకుంది.హెలికాప్టర్లు సహాయంతో 500 మంది భద్రతా దళాలను ఈ ప్రాంతంలో దింపారు. ఆపరేషన్ లో చత్తీస్గడ్, తెలంగాణ పోలీసులు, పారామిలిటరీ దళాలు మాత్రమే పాల్గొన్నాయి. అదే సమయంలో బీహార్, జార?ండ్ నుండి కేంద్ర భద్రత సిబ్బంది కూడా కర్రెగుట్ట కు చేరుకున్నట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది . మావోయిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆపరేషన్ లో భద్రతా దళాలు ఐదు మంది మావోయిస్టులను హత మార్చారు. వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. వారి వద్దనున్న అనేక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమయంలో కర్రెగుట్ట పర్వత ఉష్ణోగ్రత 40 నుండి 45 డిగ్రీల మధ్య ఉండటంతో చాలామంది జవాన్ల ఆరోగ్యం క్షీణించింది. ఆపరేషన్ లో సుమారు 40 మంది జవాన్లు డిహైడ్రేషన్ గురయ్యారు. మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు తాకి ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఆపరేషన్ ఇప్పట్లో ఆగదని కొనసాగుతుందని ఫోర్సు ఉన్నతాధికారులు తెలిపారు. కర్రెగుట్టను ఆనుకొని ఉన్న మరో రెండు కొండలను కోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భూపాలపట్నం వైపు ఉన్న కొండలను ఆక్రమించిన తర్వాత అక్కడ నుండి కూడా కదలిక ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ మేరకు అధికారులతో ఐబిచీఫ్ సమావేశం నిర్వహించారు. ఆపరేషన్ కొనసాగుతుందని బ్యాకప్ కోసం ఇతర జిల్లాల నుండి కూడా బలగాలను పిలిపించాలని సమావేశంలో నిర్ణయిం చారు. తెలంగాణ శాంతి చర్చల సభ్యుడు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కర్రెగుట్టల కొండల్లో జరుగుతున్న ప్రధాన మావోయిస్టుల ఆపరేషన్ ఆపడానికి తెలంగాణ శాంతి చర్చల సభ్యుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. ఈ ఆపరేషన్ ఆపడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన ముఖ్యమంత్రి అభ్యర్థించి నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు తెలిసింది.



## మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన
# బేబిమూన్ హై స్కూల్ విద్యార్థులు



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం నగరంలోని బేబీ మూన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 2024 25 విద్యా సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాల్లో అసాధారణ ఫలితాలను సాధించి ఔరా! అనిపించారు. 2025 ఎస్ఎస్సీ ఫలితాలను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో నిష్ణాతులైన ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో అహర్నశల కృషితో మా యొక్క సహాయ సహకారాలతో కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపో కుండా అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అద్భుత విజయాలను సొంతం చేసుకున్న మా విద్యార్థులను వారి విజయానికి అసాధారణ ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ ఒక ప్రణాళిక బద్ధంగా నైపుణ్యం కలిగినటువంటి అనుభవం ఉన్నటువంటి విద్యాధికులైనటువంటి ఉపాధ్యాయులచే విద్య బోధన గావిస్తూ నిరంతరం వారి యొక్క అభివృద్ధికై శ్రమిస్తూ కేవలం విద్య బోధనలోనే కాకుండా కళలు సాహిత్యం క్రీడలు సృజనాత్మకత అంశాలలో అరితేరేలాగా శిక్షణనిస్తూ విద్యార్థి యొక్క సమగ్ర అభివృద్ధికై ఎంతో కృషి చేయుచున్నామని తెలిపారు. ఈ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభను దాటి అద్భుత విజయాలను సొంతం చేసుకున్న మా ఆణిముత్యాలు హాస్య ప్రియ 555, శాంతి శరణ్య 554, నక్షత్ర 552 మార్కులతో అనన్య సామాన్య విజయాలను సొంతం చేసుకున్నారనీ పేర్కొన్నారు. ఇందుకు వారికి మనస్ఫూర్తిగా కరస్పాండెంట్, డైరెక్టర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ
### జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్
### ఒ.బి.సి. సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాపర్తి శరత్ కుమార్ నియామకం



ఖమ్మం,(నేటి శుభోదయ): బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ సూచనల మేరకు ఒ.బి.సి. సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఖమ్మం నగర 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ను నియమించినట్లు జిల్లా ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ తెలిపారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ నియామక పత్రాన్ని బుధవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ కు పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సైతం కార్పొరేటర్ శరత్ కుమార్ ను అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో పార్టీ పదవి అందజేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం లకు కార్పొరేటర్ శరత్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ఒ.బి.సి. సెల్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నాయకుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి పబ్లిక్ పరిక్ష ఫలితాల్లో
# 'హార్వెస్ట్'కు ఉన్నత శ్రేణి ఫలితాలు

ఖమ్మం,(నేటి శుభోదయ): తెలంగాణా రాష్ట్రప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించి, అగ్రశ్రేణిలో నిలిచారని 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం 'బుధవారం' ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024-25 విద్యాసంవత్సరానికిగాను బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని ఎస్.కె. మాహి జూహ 569/600 మార్కులు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. తదుపరి జి. జ్యోత్స్న 565/600, 2. 564/600, 3. 561/600, 2. 558/600, 2. 557/600, 2. కుమార్ 557/600 సాధించి ఉన్నత శ్రేణిలో నిలిచారన్నారు. తమ విద్యార్థినీ, విద్యార్థులు 59 మంది 500 మార్కులు పైగా సాధించారని వారు వివరించారు. సబ్జెక్టుల వారీగా తెలుగులో 15 మంది, హిందీలో 54 మంది, ఇంగ్లీషులో 49 మంది, గణితంలో 26 మంది, సైన్స్లో 29 మంది, సోషల్లో 29 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎ1 గ్రేడ్లు సాధించడం జరిగిందన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.



# అంకురాలో ప్రపంచస్థాయి ఫెర్టిలిటీ సెంటర్
### ప్రారంభించినట్టు ప్రకటించిన డైరెక్టర్ డాక్టర్ రాకేష్



ఖమ్మం, (నేటి శుభోదయ): ఖమ్మం అంకుర ఆసుపత్రిలో ప్రపంచస్థాయిలో వైద్యసేవలు అందించే విధంగా 9ఎం ఫెర్టిలిటీ, చైల్డ్ డవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించినట్టు అంకుర సంస్థల డైరెక్టర్ డాక్టర్ రాకేష్ చల్లగుల్ల ఓ ప్రకటనలో తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న అంకుర ఆసుపత్రిలో ఖమ్మం బ్రాంచి నందు అధునాతన సౌకర్యాలతో సెంటర్ ను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. వైద్య రంగంలో నైతిక విలువలను పాటిస్తూ, పారదర్శకమైన వైద్య సేవలు అందించమే తమ లక్ష్యంగా అంకుర యాజమాన్యం ముందకెళ్లడమే కాక తమ లక్ష్యాలను సాధించుకోగలిగామని ఆయన పేర్కొన్నారు. దేశంలో 15 శాతం జంటలు వంధత్వంతో పోరాడుతున్నారనీ, 27.5 మిలియన్ల మంది గర్భం దాల్చడంతో సవాళ్లను ఎదుర్కొం టున్నట్టు రికార్డులు చెబతున్నాయన్నారు. తెలంగాణలో సైతం ఈ తరహా సమస్యలు అత్యధికంగా ఉత్పన్నమవుతున్న తరుణంలో సంతానోత్పత్తి సంరక్షణతోపాటుగా పిల్లల అభివృద్ధికి అవసరమైన వైద్యసేవల అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే హైదరాబాద్, పూణే, భువనేశ్వర్లలోని అంకుర ఆసుపత్రులలో 9ఎం ఫెర్టిలిటీ సెంటర్లను ప్రారంభించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామనీ, ప్రస్తుతం ఖమ్మంలో కూడా ఆ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక వైద్య పద్ధతుల్లో ప్రతీ జంట అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించనున్నట్టు ఆయన తెలిపారు. ఫెర్టిలిటీకి సంబంధించి ఎక్కువ కుటుంబాలకు వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడానికి అంకురా హాస్పిటల్ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. దేశంలో 38 మిలియన్లకు పైగా పిల్లలు ఎదుగుదల లోపాలను కలిగి ఉంటున్నారనీ, వాటిని ముందస్తుగా గుర్తించి వైద్య సేవలు అందించేందుకు తమ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులున్నారు. ఇకపై ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మంలోని అంకుర అసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఫెర్టిలిటీ, చైల్డ్ డవలప్మెంట్ సేవలు పొందాలని ఆయన కోరారు.





## ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# పహల్గాం మృతులకు ఘన నివాళి




సాధనాల వీరేంద్ర (నేటి శుభోదయ) ఏప్రిల్ 30, 2025.: కాశ్మీర్ పహల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గుల్ మోహర్పార్క్ ట్రాఫిక్ సిగ్నల్స్ నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ చేసారు . పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో ఫౌండేషన్ సభ్యులు, యువత పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతి పై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వనుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేసుకుంటూ ఒకసారి హిందువులంతా ఒకటైతే వాళ్ళ పరిస్థితి ఏంటో తెలుసుకోమని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో గడ్డం రఘు, మహేందర్ సింగ్, నేమదేవ్, సర్వేష్, ఏశ్వంత్, నిఖిల్, తరుణ్ గౌడ్,కార్తీక్, రఘు యాదవ్, రాకేష్, బన్నీ, సాయి చారీ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసిన
# యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల



ఖమ్మం,(నేటి శుభోదయ): స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో అటానమస్ బ్యాచ్ కు సంబంధించిన బి.టెక్., ఎం.టెక్., ఎం.బి.ఏ., ఎం.సి.ఏ 2024-25 విద్యా సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ , సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి సంయుక్తంగా మంగళవారం విడుదల చేసారు. అటానమస్ హెూదా దక్కించుకున్న మొదటి సంవత్సరమే అద్భుత ఫలితాలను సాధించుకోగలిగామని తెలియజేశారు. బి.టెక్, యమ్.బి.ఎ, ఎం.సి.ఎ మరియు ఎం.టెక్ కోర్సులకు చెందిన ఫలితాలను కళాశాల పరీక్షా విభాగంలో మంగళవారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అటానమస్ హెూదాను సాధించటమే కాక దానికి తగ్గ ప్రత్యేక కార్యాచరణను అవలంబించడం ద్వారా విజయాన్ని అందుకోగలిగామని తెలియజేసారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి ఫలితాలను వెల్లడిస్తూ ఈ.సి.ఈ. కు చెందిన మధుష 10/10 యస్.జి.పి.ఎ సాధించినట్లు తెలిచజేసారు. సి.యస్.ఈ. (ఎఐ అండ్ యమ్ఎల్) కు చెందిన సభాఅబ్రిన్ కు 9.9, సి.యస్.ఈ (డేటా సైన్స్) కు చెందిన ఎ. బినేష్ కుమార్ కు 9.85, సి.యస్.ఈ.కు చెందిన ఎ. కావ్యశ్రీ కు 9.8, ఈ.ఈ.ఈ. కు చెందిన డి. ప్రశంషా కు 9.65 యస్.జి.పి.ఎ సాధించారని తెలియజేసారు. మొదటి సంవత్సరం అన్ని బి.టెక్ కోర్సులకు గాను తమ కళాశాల 63.48 శాతం ఫలితాలను సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలియజేసారు. వీటితో పాటు యమ్.సి.ఎ. 81.63. యమ్.బి.ఎ. 64.17 మరియు ఎం.టెక్ లో 55.56 శాతం ఉత్తీర్ణతను సాధించామని తెలియజేసారు. ఈ సందర్భంగా విజయాన్ని అందుకున్న విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్



ఆమనగల్లు(నేటి శుభోదయ): బి. ఎన్ రెడ్డి నగర్ ఎన్.బి.ఆర్ కన్వెన్షన్ లో రమేష్ గౌడ్,నిర్మల కుమార్తె,కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు సూచనలతో పార్టీ సమీక్షా సమావేశం



హైదరాబాద్ బ్యూరో. (నేటి శుభోదయ): సికింద్రాబాద్ జిల్లాలో సంస్థాగత పార్టీ పదవుల నియామకం మరియు పార్టీ విషయాలు చర్చించుటకు పీసీసీ నుండి సికింద్రాబాద్ జిల్లా పరిశీలకులు కీచన్నగారి లక్ష్మా రెడ్డి మరియు రాచమల్ల సిద్దేశ్వర్ గార్ల సమక్షంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారి అధ్యక్షతన ఈ రోజు గాంధీ భవన్ లో జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పరిశీలకులు కిచ్చన్న గారి లక్ష్మా రెడ్డి రాచమల్ల సిద్దేశ్వర్ మాట్లాడుతూ. జిల్లా లో పార్టీ పరిస్థితి, కమిటీల ఏర్పాటు విషయంలో ముఖ్య నాయకుల సహాలను తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలియజేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను సమీక్షించడంజరిగింది. అలాగే జిల్లాలోని 5 నియోజక వర్గాలలో పై వివరాల కోసం నియోజక వర్గాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు శ్రీ గణేష్ గారు నియోజకవర్గాల ఇంచార్జులు ఆదమ్ సంతోష్, కోట నీలిమ, కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మరియు డివిజన్ అధ్యక్షులు జిల్లాలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ?



## క్రీడాకారుల కోసం బాల్ బాడ్మింటన్ క్లబ్ ఉచిత శిక్షణ



యాడికి ఏప్రిల్ 30 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (నేటి శు భోదయం తెలుగు దినపత్రిక): పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు గ్రామంలో ఆసక్తి గల క్రీడాకారుల కోసం బాల్ బ్యాడ్మింటన్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని శిక్షకుడు గిరి మే నెల ఒకటవ తేదీ నుండి నుండి 10 వ తేదీ వరకు క్రిష్టిపాడు గ్రామంలో బాల్ బాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు గల పిల్లలకు కోచింగ్ జరుగుతుంది ఉదయం 6:00 గంటల నుండి 10:00 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు శిక్షణ జరుగుతుంది. ఆటల కారణంగా పిల్లలు మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉంటారు అలాగే వారిలో నైపుణ్యం బయటకు తీసుకురావాడమే మా లక్ష్యం, మరో 2 నెలల్లో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు మన పిల్లల టీం సిద్ధం చేయడం అలాగే మన పిల్లలు రాష్ట్ర స్థాయి కి జాతీయ స్థాయికి ఆడాలని ఈ కోచింగ్ క్యాంపు ముఖ్య ఉద్దేశం అని కోచ్ గిరి తెలియచేశారు. ఏదన్నా సలహాలకు ఈ క్రింది నంబర్ను సంప్రదించాలని కోరారు. 9490361936

## నేడు కొత్తపేట గ్రామానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాక



కేశంపేట (నేటి శుభోదయ): షాద్ నగర్ శాసన సభ్యులు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ గురువారం ఉదయం.8.30 నిమిషాలకు కేశంపేట మండల కేంద్రంలోనీ కొత్తపేట గ్రామం సింగిల్ విండో లో వడ్ల కోనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నరు. కావున ఈ కార్యక్రమానికి అన్ని గ్రామల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, రైతులు, ఎన్ఎస్ యుఐ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం మరియు టీపీటీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో పాలీసెట్ పరీక్ష నిర్వహణ




విస్సన్నపేట : (నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): తిరువూరు నియోజకవర్గంలోని శ్రీవాహిని ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ కళాశాలలో 30-04-2025 తేదీన స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో పాలిసెట్ 2025 పరీక్ష నిర్వహించబడింది దీనికి సంబంధించి మొత్తముగా 1181 మంది దరఖాస్తు చేసుకోగా 983 మంది విద్యార్థులు హాజరైనారనీ పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ నాగేంద్రబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరావు, సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాలలో గీతాంజలి జైత్రయాత్ర



ఖమ్మం,**(నేటి శుభోదయ):** స్థానిక శ్రీనివాస నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ విద్యార్థులు ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో తమ జైత్రయాత్రను కొనసాగించారు. డీ. బిందుప్రియ - 590/600 మార్కులతో అగ్రభాగాన నిలిచింది, పి. ఫణీంద్ర - 574 , పి. ఉజ్వల - 570 , జి వేదశ్రీ - 566, ఎన్ .దీపిక - 563, పి.హెచ్.ఎస్ మణికంఠ-557, డి. నామ సహస్ర-556, సిహెచ్. జోత్స్న - 551,ఎస్ జోషిత్ సాయివర్మ - 550, సి. హెచ్. సౌజన్య -550 మార్కులు సాదించారు. పరీక్ష వ్రాసిన విద్యార్థులందరు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. 550 పైన 10 మంది విద్యార్థులు, 500 మారులపైన 31 మంది విద్యార్థులు సాధించారు. డి బిందుప్రియ మార్కులు -తెలుగు -98, హింది -96, ఇంగ్లీషు - 100, మాథ్స్ -99, సోషల్ - 98 మార్కులు సాదించింది. ఉత్తీర్ణులయిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ టివిఅప్పారావు,పాఠశాలడైరెక్టర్లుటి.పద్మ,టీ.అరుణ్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# వరికుంటపాడు మండలంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ వలసలు..!

### 85 వైసిపి కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిక..!
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పట్ల ఆకర్షితులై టిడిపిలో చేరినట్లు తెలిపిన మూలే వీరారెడ్డి..!
### టిడిపిలోకి చేరికల లో కీలక పాత్ర పోషించిన కన్వీనర్ చంద్ర ను అభినందించిన కాకర్ల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): వరికుంటపాడు మండలం జి కొండారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మూలే వీరారెడ్డి, ఆయన అనుచర వర్గం సుమారు 85 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలం మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వారి ఒప్పందం మేరకు చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలుగుదేశం



జెండాలను కప్పి వైసిపి నాయకులను సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో వరికుంటపాడు మండలం నా సొంత మండలం అని ఇక్కడ నుండే తిరిగి మళ్లీ చేరికలు జరగడం శుభపరిణామం ఉన్నారు. పార్టీ పట్ల ఆకర్షితులై వచ్చే వారిని స్థానిక నాయకులు ఆహ్వానించాలన్నారు. అందరికీ ప్రాధాన్యత ఉంటుందని ఇందులో సందేహాలు వద్దన్నారు. అదేవిధంగా త్వరలో గండిపాలెంలో భారీగా చేరికలు జరుగుతాయన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 160 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఇప్పటికే 100 కోట్లు పనులు పూర్తికాగా 60 కోట్ల కు ప్రతిపాదనలు జరిగి పనులు ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రోజుకు 18 గంటలు పని చేస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉదయగిరి నియోజకవర్గంలో నేను కూడా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నట్లు తెలిపారు. సమిష్టిగా కృషి చేసి ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. విభేదాలు వీడి ఐక్యమత్య రాగంతో కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వరికుంటపాడు మండలం నాయకత్వాన్ని అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి మూలే వీరారెడ్డి నాయకత్వంలో అనుచర వర్గం మరియు మండల నాయకత్వం పూల వర్షం కురిపిస్తూ భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ బ్యాండ్ మేళం నడుమ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారిని శాలువాలు పూలమాలలలు గజమాలతో ఘనంగా సన్మానించారు. జై తెలుగుదేశం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, ఉదయగిరి ముద్దుబిడ్డ కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు జడ్పిటిసి సభ్యులు నాగేంద్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుపల్లి వెంకటసుబ్బయ్య వైస్ చైర్మన్ రమణారెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు నరసారెడ్డి మాజీ కన్వీనర్ వెంకయ్య ఉదయగిరి నాయకులు సిహెచ్ బయన్న ఎస్ కే రియాజ్ బొజ్జ నరసింహులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా నిర్మించిన నిర్మాణాలు కూల్చి వేసిన రెవెన్యూ శాఖ అధికారులు

రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్30(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ మండల రెవెన్యూ పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో గల బుద్వేల్ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో యదేచ్చగా నిర్మాణాలు చేపడుతున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన ఎమ్మార్వో తన సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం అక్రమ నిర్మాణాలను జెసిబిల సహాయంతో కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నిసార్లు హెచ్చరించిన కబ్జారా యుళ్ళ తిరులో మార్పు రావడంలేదని ఎమ్మార్వో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జారాయుళు తెలివితేటలను ప్రదర్శించి రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలను చేపట్టి వాటికి దొంగ ఇంటి నెంబర్లను రాసి ఈ స్థలం తమదేనంటూ అధికారులపై తిరగబడుతున్నారు. ఇక అధికారులు మాత్రం తమ రికార్డుల ప్రకారం బుద్వేల్ పరిసర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలుగా ఉన్న భూములన్ని ప్రభుత్వానివేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జాలు చేసేందుకు ఎంతటి వారైనా ఉపేక్షించబమని ఎమ్మార్వో స్పష్టం చేశారు. పోలీసుల బందోబస్తు నడుమ రెవెన్యూ సిబ్బంది ఈ అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఇకముందు కబ్జారాయులకు ఎమ్మార్వో హెచ్చరికలు జారీ చేశారు. కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి ఉండదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంతమంది కబ్జారా ఇల్లు రాజకీయ నేతల అండదండలతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఈ అక్రమ నిర్మాణాలపై కబ్జారాయుళ్లతో పాటు రాజకీయ ప్రమేయం ఉన్నట్లు తేలితే వారి పైన కూడా కేసులు నమోదు చేసి అవసరమైతే పీడియాక్టులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. తమ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉన్నది ప్రభుత్వ స్థలాలను కాపాడడానికి కానీ ఇది దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండాలని ఆయన హెచ్చరించారు. బుద్వేల్ ప్రాంతంలో సుమారు 15 కు పైగా అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు ఎమ్మార్వో ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముందు ఇలాంటి దుచ్చేర్ల లకు పాల్పడే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టడమే కాకుండా వాటికి దొంగ ఇంటి నంబర్లను రాస్తే పీడీ యాక్ట్ నమోదు చేసి సంవత్సరం కాలం పాటు బెయిల్ రాకుండా కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. ముందు ప్రభుత్వ స్థలాల జోలికి వెళ్లాలంటేనే భయంతో వణుకు పుట్టేలా తమ చర్యలు ఉంటాయని వారు అన్నారు. అక్రమ నిర్మాణాలకుల్చివేతల్లో రెవెన్యూ సిబ్బంది అధికారులు రక్షణగా పోలీసులు తదితరులు ఈ కూల్చివేతల్లో పాల్గొన్నారు.









## ప్రభుత్వ పాఠశాలలోఅదనపు గదుల నిర్మాణం కోసం లంకిశెట్టి దంపతులు లక్ష విరాళం



మచిలీపట్నం ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఆడపిల్లలు దూర ప్రాంతం వెళ్లకుండా గూడూరు మండలం ఆకుమరు గ్రామంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రోత్సాహంతో అప్పర్ ప్రైమరీ స్కూలును హై స్కూల్ స్థాయికి పెంచడం అభినందనీయమని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. బుధవారం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం లంకిశెట్టి బాలాజీ వనజ దంపతులు లక్ష రూపాయలు విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ మాజీ సర్పంచ్ గోపినాగబాబుకు గ్రామ పెద్దలకు మచిలీపట్నంలో అందజేశారు. తమ పూర్వీకుల గ్రామమైన ఆకుమ్రు గ్రామంలో విద్యకు ప్రాధాన్యమిస్తూ పెడన శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయం గ్రామంలో హర్షం వ్యక్తం అవుతుందని బాలాజీ అన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు వారి నియోజకవర్గ ప్రజలు పరిధిలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ గుర్తించి ప్రజల అవసరాలు తీర్చినప్పుడు ప్రజల గుండెల్లో వారి యొక్క స్థానం పదిలంగా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు మేధావులుగా ఎదుగుతున్నారు అని చెప్పడానికి కృత్తివెన్ను మండలం నుండి ముత్యాల రాజు ఐఏఎస్ ఆఫీసర్ గా ఎదగడం ఉదాహరణని బాలాజీ అన్నారు. ఆకుమరు గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన లంకిశెట్టి బాలాజీ కుటుంబ సభ్యులు నేడు గ్రామంలో పాఠశాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల కేటాయించడం అభినందనీయమని మాజీ సర్పంచ్ గోపి నాగబాబు అన్నారు రాబోయే విద్యా సంవత్సరం నుండి హై స్కూల్ క్లాసులు ప్రారంభమవుతాయని తెలియజేశారు. ఆకుమ్రు గ్రామ అభివృద్ధికి పెడన శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ ఇస్తున్న సహకారం మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుమ్రు గ్రామ మాజీ విఆర్వో లంకిశెట్టి సాయిబాబు, తాడేపల్లి రమేష్, మల్లంపల్లి వీర వెంకట రామాంజనేయులు బాబు, ఎస్బిఐ విశ్రాంత ఉద్యోగి లీలా ప్రసాద్ స్కూలు ప్రధానోపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థల విజయకేతనం..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 30 (నేటి శుభోదయ): నారాయణ విద్యాసంస్థల విజయదుందుభి ఈ రోజు వెలువరిచిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక నారాయణ ఆదిభట్ల బ్రాంచ్ అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించింది.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి జూపల్లి అర్జున్ (591/600)ని విద్యాసంస్థల జీఎం గోపాలరెడ్డి ,ఏజీఎం మనోహర్ రెడ్డి , మరియు పాఠశాల ప్రిన్సిపాల్ పీటర్సన్ , డీన్స్ మరియు పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు..

## గ్రామాల దశ దిశను మార్చి అభివృద్ధి చేసి చూపిస్తాము

### కాకర్ల సురేష్ - చంద్ర మధుసూదన్ రావు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి) : ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమం అందించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం వరికుంటపాడు మండలం జి కొండారెడ్డి పల్లిలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు స్థానిక వరికుంటపాడు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కాకర్ల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర మధుసూదన్ రావు, ముజ్జే లక్ష్మీనారాయణ, పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, దేవన బోయిన మధు, ఆరె కొండ వెంకటరత్నం, జనసేన పటాన్ రసూల్, తెల్ల గొర్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మంథని మండలంలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

### మండల విద్యాధికారి దాసరి లక్ష్మి





మంథని, ఏప్రిల్-30 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించారని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బాయ్స్ హై స్కూల్ సూతరి సాత్విక్ రాజ్ 562, ఆదిత్య తేజ 561, బాలికల ఉన్నత పాఠశాల అవధానుల సంజన 561, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కే దుర్గ రాజ్ 444, ఎక్లాస్పూర్ ఉన్నత పాఠశాల ఎన్ లక్ష్మి ప్రసన్న 544, గుంజపడుగు కె శిరీష 530,యు రవి కిరణ్ 528, కన్నాల ఉన్నత పాఠశాల కె చరణ్ తేజ 520, జెడ్పిహెచ్ఎస్ ఆరేంద బండారి సిరి 510, జనగాం రామ్ చరణ్ 503 మార్కులు సాధించారని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.







## గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ పదవీ విరమణ అభినందన సభ



గుడివాడ ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కృష్ణా జిల్లా గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన ప్రసాదరావు బుధవారం పదవీ విరమణ సందర్భంగా



గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిబ్బంది నీ గుడివాడ వన ప్రసాదరావుని ఘనంగా సత్కరించారు) గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐ గానూ, రెండు పర్యాయములు ఎస్ఐ గాను పనిచేసినారు. పోలీస్శాఖలో క్రమశిక్షణతోపాటు, మంచి వ్యక్తిత్వం, సేవా గుణం కలిగి, తనదైన వాక్చాతుర్యంతో 40 సంవత్సరాల 4 నెలలు సర్వీస్ విజయవంతంగా పూర్తి చేసి ఉన్నతాదికారుల మన్ననలు పొందినారన్నారు. తనదైన శైలిలో తన సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుని విజయవంతంగా ముందుకు సాగారన్నార. గుడివాడలో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు వలన ట్రాఫిక్ సమస్యలు, రైల్వే గేటులు వద్ద ట్రాఫిక్ సమస్యలు శృతిమించినప్పుడు తనదైన శైలిలో, సమయస్ఫూర్తితో పరిశీలించి రైల్వే గేట్ల వద్ద వన్ వే విధానం, టౌన్ లో వాహనాలు నెమ్మదిగా వెళ్ళుటకు జీబ్రా విధానం, వాహనదారులు క్షేమంగా వారి గమ్యస్థానం చేరుకోవడమే ట్రాఫిక్ పోలీస్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రక్కన దారి సూచిక బోర్డులు, రోడ్డు మధ్యలో తెల్లని గీతలు, వాహనదారులకు రోడ్డు భద్రతా అవగాహన సదస్సులు, ఆటో డ్రైవర్లకు సంక్షేమ పథకాలు మొదలకు ఎన్నో కార్యక్రమాలు తన ట్రాఫిక్ సిబ్బంది సహకారంతో చేసి గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ గా మంచి గుర్తింపు పొందినారని పేర్కొన్నారు.ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమములో ట్రాఫిక్ ఏఎస్ఐ లు రత్నరాజు, శంకరరావు, భాగ్యవతి, రైటర్ వీరస్వామి, హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు, శ్రీనివాస్, రామకృష్ణ, మోహనరావు, ఊమెన్ కానిస్టేబుల్ మాధవీలత మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్స్, ట్రాఫిక్ గార్డ్స్ అందరూ పాల్గొని ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ గారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలు, పూల దండలు, బహుమతులతో అభినందించినారు. హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు గారు వందన సమర్పణ చేసి ఈ అంభినందన సభను ముగించినారు.

## బికనీర్ లో సీనియర్ జర్నలిస్ట్ బడే ప్రభాకర్ కు ఘన సన్మానం




విజయవాడ, ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) : సీనియర్ జర్నలిస్ట్ , నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా)జాతీయ ఉపాధ్యక్షుడు 'పెన్ యూనియన్' నాయకుడు బడే ప్రభాకర్ ను రాజస్థాన్ స్టేట్ బికనీరులో ఇటీవల జరిగిన కార్యవర్గ సమావేశాల్లో ఘనంగా సన్మానించారు. అటు మీడియా రంగంలో, ఇటు సంఘపరంగా సామాజిక సేవలలో విశేష సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ప్రభాకర్ ను ఎన్ యూ జే (ఐ) జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రియుగ్ నారాయణ తివారీ, మహిళా కన్వీనర్ అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్రదాయ రీతిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుశ్శాలువాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర సంఘ నాయకులు భవాని జోషీ, శ్యామ్ మారు, జాతీయ కార్యవర్గ సభ్యులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత, గరికపాటి వెంకట సాంబశివ రావు(శివ), బీడీఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఐటి మంత్రి శ్రీధర్ బాబు



మంథని/కాటారం, ఏప్రిల్-30 (నేటి శుభోదయం దినపత్రిక): బుధవారం సాయంత్రం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవ్ పూర్ నుండి



కాటారం వెళ్తుండగా మార్గమధ్యలో బొమ్మాపూర్ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అటువైపు వెళ్తున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గాయలైన వారిని గమనించి తన వాహనాన్ని ఆపి, విషయం తెలుసుకొని వెంటనే వారిని తన స్కార్పియో ప్రత్యేక వాహనంలో హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయించాలని స్థానిక పోలీసులకు సూచించారు.ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన మంత్రి శ్రీధర్ బాబు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్ట పరిహారం

### ఏ. పి. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం, ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): సింహాచలంలో గోడ కూలిన సంఘటనపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సంఘటన అనంతరం హుటాహుటిన రంగంలోకి దిగి సహాయక చర్యల్ని ఆమె ముమ్మరం చేశారు. బుధవారం తెల్లవారుజామున మృతదేహాల్ని వెలికి తీసేందుకు మంత్రే స్వయంగా రంగంలోకి దిగారు. అంతేకాకుండా సమన్వయం చేస్తూ సహాయక చర్యల్ని ముమ్మరం



చేయాలని అధికారులకు ఆదేశాలిస్తూ వచ్చారు. ఆమె కూడా జిల్లా యంత్రాంగంతో కలిసి పనుల్ని స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రుల్ని ఆస్పత్రులకు తరలించడం, మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించడం వంటివి చేసి, బాధిత కుటుంబ సభ్యుల్లో ఆమె భరోసా నింపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఆదేశాలతో ఎప్పటికప్పుడు పనుల్ని వేగవంతం చేశారు. సీఎం టెలికాన్ఫరెన్స్లోనూ ఈ ఘటనపై అనిత పూర్తి వివరాలు



తెలియజేశారు. సింహాచలం చందనోత్సవం బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. చందనోత్సవంలో గోడ కూలిన దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాల్ని బుధవారం హోంమంత్రి పరామర్శించారు. ఉదయం నుంచి కేజీహెచ్ మార్చురీ వద్దే ఉండి మృతుల కుటుంబాలకు ధైర్యం చెబుతూ ఓదార్చారు. ఎట్టకేలకు మృతుల కుటుంబాల అంగీకారం మేరకు పోస్టుమార్టం జరిగేలా మార్గం సుగమం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దుర్ఘటనకు సంబంధించి మృతుల కుటుంబాలకు రూ.25లక్షల నష్ట పరిహారం, ఒకరికి ప్రభుత్వం తరపున ఉద్యోగం ఇప్పిస్తామని ప్రకటించారు. వాస్తవానికి ఈ పరిహారం బుధవారమే చెల్లించేవారమని, అయితే జిల్లా కలెక్టర్, దేవదాయశాఖ కమిషనర్ చందనోత్సవం పనుల్లో తీరికలేకుండా నిమగ్నం కారణంగా వీలు కాలేదని మంత్రి అనిత స్పష్టం చేశారు. చందనోత్సవంలో అధికార యంత్రాంగంతో కలిసి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దుర్ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటికే ముగ్గురితో త్రిసభ్య కమిటీ వేశామని, కమిటీ నివేదిక వచ్చాక ప్రమాదానికి కారణమైన, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అనిత పేర్కొన్నారు. అదే విధంగా మృతదేహాల్ని తరలించేందుకు మహా ప్రస్థానం వాహనాల ఏర్పాట్లను ప్రభుత్వమే పర్యవేక్షిస్తోందన్నారు.

# మత విద్వేషం హిందూ దేశం స్థాపన వారి దేశం

### డాక్టర్ రామ్ పునియాని
### హిందూ ముస్లిం రాజకీయాలే వారి లక్ష్యం
### రాంపూర్ ఎంపీ మౌలానా మొహిబుల్లా నద్వి ,
### జె ఎన్ యు ప్రొఫెసర్ హఫీజ్ ల్ రెహమాన్

ఖమ్మం, **(నేటి శుభోదయ):** దేశం లో మత విద్వేషం ర. గిలించడం, ప్రజాస్వామిక వ్యవస్థ బదులు హిందూ దేశం స్థాపనే వారి ధ్యేయం అని ప్రొఫెసర్ , డాక్టర్ రామ్ పునియాని అన్నారు. బుధవారం మధిర లో ముసిం ఐక్య సంఘం ( మధిర నియోజక వర్గం) అధ్యక్షులు మౌలానా ముజాహిద్ ఇషాతి ,ఉపాధ్యక్షులు షేక్.





హుస్సేన్ అధ్యక్షతన ఈద్ మిలాప్, వక్ఫ్ సవరణ చట్టం వ్యతిరేక బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. మతం పేరుతో హింస, హత్యలు సాగిస్తూ 2 సీట్ల తో ఎదిగి , గత 11 సంవత్సరాల నుండి అధికారం చెలాయిస్తూ మను ధర్మం తీసుకుని రావడాని కి ప్రయత్నిస్తున్నా వారు హిందూ , ముస్లింల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. వారి ఈ ప్రయత్నాలు హిందూ ముస్లింలకు మాత్రమే కాకుండా క్రిస్టియన్, జైన్ వంటి వారి కీ కూడా ప్రమాదమే అని ఆరోపించారు. వారి విద్వేషం కు వ్యతిరేకంగా మనం ప్రేమాభిమానాలు కురిపించాలని పిలుపు ఇచ్చారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన రాంపూర్ ( ఉత్తర ప్రదేశ్) సమాజ్ వాదీ పార్టీ ఎంపీ మౌలానా మోహిబ్బుల్లా నద్వి మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం కేవలం రాజ్యాంగం గానికి వ్యతిరేకం మాత్రమే కాకుండా మన ప్రజాస్వామ్యానికి ప్రమాద కరం అన్నారు. అంతే కాదు ఈ చట్టం రూప కల్పనలో డజన్ మందిలో ఒక్కరే ముస్లిం వ్యక్తి ఉండటం , వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, పేద ముస్లింల ప్రయోజనాలకు కోసం అనే వారి మాటల్లోని చిత్త శుద్ధి తెలుస్తుందన్నారు. వక్ఫ్ ఆ న్యాక్రాంతం విషయంలో కేంద్ర ప్రభుత్వం



చేసిన సవరణ లో శిక్ష కాలాన్ని తగ్గించడం గమనిస్తే మరిన్ని ఆక్రమణలకు ప్రోత్సాహం కలిగించినట్లు ఉందని దుయ్యబట్టారు. ఈ విషయంలో రా జీ లేని పోరాటం ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివస్తుందని స్పష్టం చేశారు.జే ఎన్ యు ప్రొఫెసర్ హఫిజ్జుల్ రెహమాన్ మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాల నుండి



పరిపాలన చేస్తున్న భారతీయ జనతా పార్టీ హిందూ ముస్లిం పేరుతో రాజకీయాలు చేస్తూ మత కలహాలను సృష్టిస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం వక్ఫ్ సవరణ చట్టం 2025 వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసమని అంటున్నా వాస్తవానికి ముస్లింల ఆస్తులనుదోచుకునేందు కే అని విమర్శించారు. రైతుల ప్రయోజనాల కంటూ రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చినప్పుడు రైతులు ఏ విధంగా పోరాడి ఆ చట్టాలను వెనుకకు తీసుకునేటట్టు చేసిన తీరులోనే ఈ వక్ఫ్ సవరణ చట్టం ని కూడా వెనుకకు తీసుకోక తప్పదని హెచ్చరించారు. అప్పటివరకు మన పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మైనార్టీ కమిషన్ తెలంగాణ చైర్మన్ తారీక్ అన్సారీ , మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు , సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ , ఎం బి టి అధికార ప్రతినిధి అంజాతుల్లా ఖాన్ ఖలీద్, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ బాధ్యులు మౌలానా మహమ్మద్ సయీద్ అహ్మద్ ఖాష్మీ , మహమ్మద్ అసాద్ , మహమ్మద్ ఇలియాస్ , ముఫ్తీ జలాలుద్దీన్ , మౌలానా అబ్దుల్ ఖాదర్ , హఫీజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ , టిఆర్ఎస్ ఖమ్మం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
### వీ.సీ ద్వారా కలెక్టర్లతో మంత్రులు
### ఉత్తమ్ కుమార్, తుమ్మల సమీక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో 5.34 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం 40 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతోందని అన్నారు. ఇంకనూ లక్షన్నర మెట్రిక్ టన్నుల వరకు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నాయని మంత్రుల దృష్టికి తెచ్చారు. ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాకు రాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని, ముఖ్యంగా జిల్లాకు ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, గన్నీ బ్యాగులు వంటి వాటి కొరత లేదని అన్నారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి వెంటదివెంట రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రూ. 875 కోట్ల



మేరకు బిల్లుల చెల్లింపులు జరిగాయని కలెక్టర్ వివరించారు. అయితే సన్నలకు సంబంధించిన బోనస్ డబ్బులు మంజూరు కావాల్సి ఉందని అన్నారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడ కూడా రైతులు ధాన్యం అమ్మకం విషయంలో ఇబ్బంది పడకుండా చూడాలని, ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా పోలీస్, రవాణా శాఖలతో సమన్వయాన్ని పెంపొందించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సకాలంలో అందించేలా చూడాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ధాన్యం నిల్వలను కేటాయించాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ముందస్తుగానే రైతులకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. మరో రెండు, మూడు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం....

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. బుధవారం నవీపేట్, జక్రాన్పల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన సదస్సులలో భూభారతి చట్టంపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి భరోసా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం -2025 తెచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం భూ సమస్యలను సంబంధిత అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలనే విషయమై స్పష్టమైన మార్గదర్శకాలు పొందుపరుస్తూ నిర్దిష్ట గడువు విధించారని అన్నారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీలు వ్యవస్థను కూడా ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. సివిల్ కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని, ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు.గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా భూ వివాదం ఉంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూభారతి చట్టంలో ఆ అవసరం లేకుండా రెండంచెల అప్పీల్ వ్యవస్థ ద్వారా సమస్యలు పరిష్కరించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీలు చేసుకున్న సన్న, చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. దీంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల వాటిని పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. అధికార వికేంద్రీకరణ చేస్తూ భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల అనేక సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తులపై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు



సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి, హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూభారతిలో సెక్షన్ 8 ప్రకారం సివిల్ డిక్రీలు, లోకాయుక్త డిక్రీలు, ఇనాం భూములకు ఓ.ఆర్.సీలు తదితర వాటిని జారీ చేసే అధికారాలను ప్రభుత్వం ఆర్డీఓలకు కల్పించిందని కలెక్టర్ వివరించారు.భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామాలలో వాటిని ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాది భూముల రికార్డులను కూడా తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని అన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో భూమికి భూదార్ సంఖ్య కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనివల్ల భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల సర్వే మ్యాప్ లను సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులలో పొందుపరుస్తారని అన్నారు. రైతులు లైసెన్స్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి భూముల మ్యాప్ ను సమర్పిస్తే, ప్రభుత్వ సర్వేయర్ పరిశీలించి దానిని పాస్ బుక్కుతో అనుసంధానిస్తారని తెలిపారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే, భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా నిర్వహించే రైతు సదస్సులలో అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ నూతన చట్టంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ చట్టంలో ఎలాంటి అంశాలు ఉంటే బాగుంటుందనే దానిపై సలహాలు కూడా అందించవచ్చని సూచించారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు. కాగా, నిజామాబాద్ రూరల్ మండలానికి సంబంధించి గుండారం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.

## విప్ యార్లగడ్డ చొరవతో వంతెనలకు నూతన సొబగులు



విజయవాడ ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): గన్నవరం శాసన సభ్యుడు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో జాతీయ రహదారి పైన ఉన్న వంతెనలకు నూతన శోభ సంతరించుకొనుంది. రామవరప్పాడు నుండి బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామం వరకు గతంలో టిడిపి ప్రభుత్వం ఉండగా ఎంతో అందంగా సుందరంగా ఉండే జాతీయ రహదారిని గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేయడంతో అధ్వాన్నంగా తయారైందన్నారు. దీనికి తోడు పలు గ్రామాల్లో వ్యర్థాలను జాతీయ రహదారి పక్కన వేయడంతో రహదారి డంపింగ్ యార్డ్ లా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారిని సుందరీకరణ చేయాలని పలు సమావేశాల్లో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కోరారు. అత్యధికంగా వీఐపీలు, వివిఐపీలు సంచరించే ఈ రహదారి సుందరీకరణ చేపట్టాలని, వంతెనలపై ప్లాట్ ఫామ్ పునర్నిర్మించి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జాతీయ రహదారుల సంస్థకు లేఖ రాశారు. యార్లగడ్డ లేఖ కు సానుకూలంగా స్పందించిన జాతీయ రహదారుల సంస్థ వంతెనల పై ప్లాట్ ఫామ్ పునర్నిర్మాణ పనులను ప్రారంభించింది. కేసరపల్లి ఏలూరు కాలువ పై ఉన్న వంతెన ప్లాట్ఫారం నిర్మాణ పనులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ కాంట్రాక్టర్కు పలు సూచనలు ఇచ్చారు. ఇదే దారిలో విజయవాడ వెళుతున్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ ఆగి కార్ దిగివచ్చి కార్మికుల చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారికి పూర్వపు శోభ సంతరించుకునేలా చేస్తున్న యార్లగడ్డ ను అభినందించారు.

## ప్రకృతి మామిడి తోటను పరిశీలన



పులిచెర్ల,ఏప్రిల్ 30 ,(నేటి శుభోదయ):- ప్రకృతి మామిడి తోటను పరిశీలించిన అధికారులు జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్ర బాబు, జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణారావు బుధవారం కలకడ మండలం కోన గ్రామంలో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగువుతున్న మామిడి తోటను పరిశీలించారు. వ్యవసాయ శాఖలో ఏఈవోగా తిరుపతిలో పనిచేస్తున్న కోన గ్రామానికి చెందిన విశ్వనాథ్ తనకున్న 16 ఎకరాల్లో మామిడి తోటను సాగుచేస్తున్నాడు. గతంలో రసాయనిక పద్ధతుల్లో తోటను సాగు చేయగా ఈ ఏడాది పీలేరుకు చెందిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోదేషావలి ప్రోత్సాహంతో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో తన తోటను సాగు చేసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్నజిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్ర బాబు, జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణారావు పరిశీలించారు. ప్రస్తుతంతోటలో చేపట్టిన యాజమాన్య పద్ధతులు, వాడుతున్న కషాయాలు, వాటి తయారీ, పిచికారి, అవుతున్న ఖర్చు, రసాయనిక ఎరువులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో గమనించిన తేడాలు, పెట్టుబడుల ఖర్చు వంటి విషయాలను వారు విశ్వనాథ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు హెచో సుకుమార్ రెడ్డి, వీహెచ్ఎ అక్రమ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని ఉమా కుమారుడి వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్, ప్రముఖులు







విజయవాడ, ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

## పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డిని గృహనిర్బంధం చేయడం అన్యాయం



పులిచెర్ల,ఏప్రిల్ 30 ,(నేటి శుభోదయ) :- ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డిని గన్నవరం, విజయవాడలోని ఆమె నివాసంలో గృహ నిర్బంధం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ, ఒక మహిళా నేతను నేరస్తురాలిలా ముట్టడించడం, గృహ నిర్బంధం చేయడం సమాజపరంగా, ప్రజాస్వామ్య పరంగా తీవ్ర అభ్యంతరకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం 2015 అక్టోబర్ 22న ఉద్దండరాయునిపాలెం గ్రామంలోనే ప్రధాని నరేంద్ర మోడీ భూమిపూజ నిర్వహించిన విషయం గుర్తుచేశారు. కానీ 2019-2024 మధ్య కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ “మూడు రాజధానుల నాటకం” ద్వారా ప్రజల్లో అయోమయం రేపిందని, ఇప్పుడు 2025 మే 2న మళ్ళీ అదే ప్రదేశంలో రెండోసారి భూమిపూజ చేస్తున్న ప్రధాని మోడీ, ఆర్థిక, రాజకీయంగా ఆంధ్ర ప్రజలతో ఎన్డీఏ ప్రభుత్వం ఎలా ఆటలాడుతోందో స్పష్టం అవుతోందని విమర్శించారు. భాజపా, తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలు తీసుకుంటున్న ద్వంద్వ ధోరణులను అమృత్ తేజ ప్రశ్నించారు. కాంగ్రెసు నేతలపై సినీ నటుడు, రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు తగదని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని దూషించటం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. దూషించాల్సింది కాంగ్రెస్ కాదు, పెహల్గాం ఉగ్రదాడికి బాధ్యులైన ఉగ్రవాదులను ఇప్పటివరకు పట్టుకోలేని ప్రధాని మోడీని పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలి అని అన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన “సూపర్ సిక్స్” పథకాల అమలులో విఫలమైన సంకీర్ణ ప్రభుత్వం, ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో శాంతి, అభివృద్ధి, ధర్మనిరపేక్షత ఉండగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్య వ్యవస్థను, లౌకిక విలువలను అపహాస్యం చేసేలా పనిచేస్తోందని తెలిపారు.

## లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల,ఏప్రిల్ 30 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అక్షయ తృతీయ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు జరిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఉభయ దారులుగా కల్లూరు కు చెందిన పూల సిద్దయ్య కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలో పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్న సన్నిధిలో అపశృతి



### గోడకూలి ఏడుగురు మృతి

విశాఖపట్నం, ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): సింహాచలం అప్పన్న స్వామి ఆలయంలో అపశృతి చోటు చేసుకుంది. క్యూలైన్ లో ఉన్న భక్తులపై గోడ కూలి ఏడుగురు మృతి చెందారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారందరినీ పోలీసులు ఆస్పత్రికి తరలిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో భక్తులు నిజరూప దర్శనం కోసం భారీగా క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఆ సమయంలో భారీ వాన కురిసింది. ఆ ధాటికి గోడ కూలి భక్తులపై పడిపోయింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఏడుగురు ప్రాణాలు వదిలారు. విశాఖ జిల్లాలోని సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా స్వామివారు నిజరూప దర్శనం ఇస్తారు. ఈ సమయంలో దర్శించుకుంటే మంచిదనేది భక్తుల నమ్మకం. అందుకే వందలాది మంది సింహగిరి బస్టాండ్ నుంచి పైనకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ ముందు రూ.300 క్యూలైన్లలో పెద్ద ఎత్తున వేచి ఉన్నారు. అర్ధరాత్రి నుంచే భక్తుల తాకిడి మరింత పెరిగింది. తెల్లవారు జామున 3గంటల సమయంలో గోడ కూలినట్టు తెలుస్తోంది. క్యూలైన్లలో ఉన్న భక్తులు ఎటువైపు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. గోడ వారి తలలపైనే ప్రధానంగా పడిపోయింది. దీంతో భక్తులు గుర్తుపట్టలేనంతగా చితికిపోయారు. ఏడుగురు మృతి చెందగా. నలుగురికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉందని తెలుస్తోంది. విషయం తెలిసిన వెంటనే ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు ఘటన వద్దకు చేరుకున్నాయి. మృతదేహాలను బయటకు తీయడంతో పాటు గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన పోలీస్ కమీషనర్



మంథని/రామగుండం, ఏప్రిల్-30 (నేటి శుభోదయం దినపత్రిక): రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం రోజున ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి. కమలాకర్, ఏఆర్ఎస్ఐ ఎం. నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థినికి ఎస్ఎస్సి ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: **(నేటి శుభోదయ):** బుధవారం రోజు విడుదలైన 10వ తరగతి ఫలితాలలో కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థిని ఎస్.క్రితి 596 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సిహెచ్.విజయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా 17 మంది ఒలంపియాడ్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించడం తమ పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఇట్టి ర్యాంకుల సాధనలో కృషిచేసిన ఉపాధ్యాయులకు అదేవిధంగా ప్రిన్సిపాల్ ఫరీదుద్దీన్ విద్యార్థిని తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రపంచంతో పోటీ పడాలంటే ఉన్నతమైన విద్య ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు గట్టి పునాది వేయాలి అంటే ఉత్తమమైన విద్యను అందించే మా విద్యా సంస్థలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం తమ విద్యాసంస్థలకు ఎంతో గర్వంగా ఉందని 500 మార్కులకు పైగానే సాధించారని ఆమె తెలియజేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర మొదటి ర్యాంక్ సాధించిన ఎస్. క్రీతి కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర మొదటి ర్యాంక్ మన నిజామాబాద్ జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణం అన్నారు




## సింహాచలం ఘటనలో సాఫ్ట్‌వేర్ దంపతుల మృతి



విశాఖపట్నం, ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) సింహాచలం ఘటనలో మృతిచెందిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న దంపతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిది విశాఖపట్నంలోని మధురవాడ చంద్రంపాలెం గ్రామానికి చెందిన దంపతులు పిల్లా ఉమామహేశ్వరరావు (30), శైలజ (26)గా నిర్ధరించారు. వీరు హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థల్లో విధులు నిర్వర్తిస్తూ.. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వీరికి వివాహం జరిగింది. బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు దర్శన నిమిత్తం రూ.300 క్యూలైన్‌లో వేచిఉండగా గోడకూలిన ఘటనలో ఉమామహేశ్వరరావు, శైలజ మృతిచెందారు. ఉమామహేశ్వరరావు హెచ్‌సీఎల్‌లో, శైలజ ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే దంపతులిద్దరూ చనిపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## పది ఫలితాలలో బిబిఎం విద్యా ర్థుల విజయకేతనం






ఖమ్మం, **(నేటి శుభోదయ):** బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక నాయుడుపేటలోని బిబిఎం పాఠశాల విద్యా ర్థులు 600 మార్కులకుగాను వై సంజిత 583, ఎం సుధీర్ 581, డి మీనా సాహితి 570, బి నిహారిక ధన్యశ్రీ 566, పి భువితేజ 565, జి ఉపజ్ఞ 564, వై 563, ఎస్ దుర్గాప్రసాద్ 563, బి సింధూజ 556, బి జయవర్ధిని 550 మార్కులు సాధించారు. అంతేకాకుండా ప్రతి ముగ్గురిలో ఇద్దరికి 500 పైగా మార్కులు, హాజరైన విద్యార్థులందరికి 70 శాతం పైగా మార్కులు సాధించడం జరిగింది. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. కాంతరావు, కరస్పాండెంట్ జి. నాగమణి, ప్రిన్సిపాల్ ఆర్. గోపాల్ రావు, ఉపేందర్,మీరా, సైదారెడ్డి, స్వప్న, పద్మశ్రీ భారతి, అనిత పాల్గొన్నారు.

## చదువు కష్టమని కాదు ఇష్టమని సత్తా చాటిన రేగోడు మోడల్ పాఠశాల విద్యార్థిని నందిని






మెదక్ జిల్లా: రేగోడ్:ఏప్రిల్ 30,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్):పదో తరగతి ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ మండల్ టాపర్గా నిలిచిన గొల్ల నందిని (562) మార్కులు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రం లోని ఆయా గ్రామాల లోని పాఠశాల విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారు. రేగోడ్ ఆదర్శ పాఠశాలకు చెందిన జి నందిని 600 మార్కులకు గాను 562 మార్కులు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు చెందిన వైష్ణవి 536 మార్కులు, జిల్లా పరిషత్ మండల కేంద్రమైన రేగోడ్ పాఠశాల కు చెందిన జ్యోతి 499 మార్కులు, గజ్వాడ గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన గణేష్ 522 మార్కులు, జిల్లా పరిషత్ లింగంపల్లి కి చెందిన విగ్నేష్ 573 మార్కులు. జిల్లా పరిషత్ జగిర్యాల పాఠశాలకు చెందిన ఎండి నవాజ్ 382 మార్కులు . రేగోడ్ మండల్ మొత్తం 92 శాతం వచ్చిందని మండల విద్యాధికారి గురునాథ్ బుధవారం తెలిపారు.

## గన్నవరం మండల, పరిసర ప్రాంతాల ప్రజలకు కృష్ణాజిల్లా ఎస్. పి. గంగాధరరావు హెచ్చరిక



మచిలీపట్నం, ఏప్రిల్ 30 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ మే 2వ తేదీన అమరావతి పర్యటన నేపథ్యంలో గన్నవరం ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాల్లో అనధికారికంగా ఎవరైనా డ్రోన్లు ఎగరవేసిన వారి పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతుందని కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ ఆర్. గంగాధరరావు హెచ్చరించారు. బ్లాక్ బెలూన్స్, ఇతర రకాలైన బెలూన్స్ ఎగరవేసిన, కార్యక్రమానికి అంతరాయం కలిగించడానికి ప్రయత్నించిన, రహదారులకి అంతరాయం కలిగించిన, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసిన అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరిగితుందని హెచ్చరించారు.

## పది ఫలితాల్లో న్యూవిజన్ కు ఉత్తమ మార్కులు



ఖమ్మం, **(నేటి శుభోదయ):** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించినట్లు పాఠశాల ఛైర్మన్ సిహెచ్ఐకె ప్రసాద్ బుధవారం తెలిపారు. పాఠశాల విద్యార్థి ఆర్. భవ్య 589 మార్కులు సాధించి రికార్డు నెలకొల్పిందన్నారు. 494 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 550కు పైగా మార్కులు 184 మంది విద్యార్థులు సాధించినట్లు ఆయన తెలిపారు. 500 నుంచి 449 మార్కుల లోపు 215 మంది విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు. తెలుగులో 119 మంది ఎ1గ్రేడ్లు, 159 ఏ2గ్రేడ్లు, హిందీలో 300 మంది ఎ1, 155 మంది ఎ2 గ్రేడ్లు, ఇంగ్లీష్ 331 మంది ఎ1, 129 మంది ఎ2 గ్రేడ్లు, గణితంలో 319 మంది ఎ1, 96 ఎ2 గ్రేడ్లు, సైన్స్లో 239 మంది ఎ1, 181 ఎ2 గ్రేడ్లు, సోషల్ 222 మంది ఎ1, 174 174 మంది ఎ2 గ్రేడ్లు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించినవిద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు సిహెచ్ కార్తీక్, సిహెచ్ గోపిచంద్, ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ, జేవి మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

## డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమైన ర్యాంకులు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: **(నేటి శుభోదయ):** నిజామాబాదు జిల్లా లో ప్రభుత్వ-లోకల్ బాడీ పాఠశాల ల్లో ప్రథమ స్థానం సాధించిన పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకేశ్వర్ విద్యార్థిని తోట రక్షిత 600కు గాను 586,డి.వైశాలి 600కు గాను 582 మార్కులు సాధించి డొంకేశ్వర్ ప్రభుత్వ పాఠశాలకి మంచి గుర్తింపు తెచ్చారని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకేశ్వర్ విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారులు, గ్రామ ప్రజలు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. డొంకేశ్వర్ పాఠశాల నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన 74 మంది విద్యార్థిని విద్యార్థులు 100%పాస్ అవడం, అందులో 20మంది విద్యార్థులు 560 పైగా మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలలో నిజంగా ఇది చరిత్ర సృష్టించడమే అవుతుందని గేజీటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహాత్మ బసవేశ్వర ఆశయాలను నెరవేర్చాలి

### రేగోడ్ లో మహాత్మా బసవేశ్వర 892వ జయంతి వేడుకలు



మెదక్ జిల్లా: రేగోడ్:ఏప్రిల్ 30,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్) ఈ సందర్భంగా రేగోడ్ వీరశైవ లింగ సంఘం సభ్యులు సుభాష్ మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ సంగం సభ్యులు సంగప్ప వీరప్ప చంద్రశేఖర్ హనుమంతు ఆదర్శ్ కుమార్ సురేష్ తదితరు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ‘మై స్కూల్’ విద్యార్థుల విశేష విజయాలు

ఖమ్మం, **(నేటి శుభోదయ):** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ‘మై స్కూల్’ విద్యార్థులు అద్భుత విజయాన్ని సాధించారు. ఈ సంవత్సరం పాఠశాల 100 శాతం ఫలితాలు నమోదు చేయగా, పలువురు విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించి పాఠశాల ఖ్యాతిని పెంచారు. ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా ప్రస్తావించదగినదిఅను శ్రీని 600 మార్కుల్లో 540 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటింది. ఆమెను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు జగదీష్, సిబ్బంది, తల్లిదండ్రులు కూడా ఆమె విజయాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, “ఇది కేవలం విద్యార్థుల కృషి ఫలితమే కాక, ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల సహకారం వల్ల సాధ్యమైందని” పేర్కొన్నారు.

## మండ్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఆకుపాటి వెంకటేష్



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు): ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మండ్ల రాము కుమారుడు శ్రీకాంత్, సుస్మిత వివాహ వేడుకలు బేస్తవారిపేట లోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర కళ్యాణమండపం నందు వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు

# స్పోర్ట్స్ న్యూస్

## టీమిండియాతో టెస్టులకు ముందు.. ఇంగ్లండ్ బోర్డు కీలక నిర్ణయం!



సొంతగడ్డపై సమ్మర్ సీజన్ షెడ్యూల్ నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్ మాజీ పేసర్ టిమ్ సౌథీ ని కోచింగ్ సిబ్బందిలో చేర్చుకునే దిశగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కాగా గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కుఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు ఇంగ్లిష్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా అతడు పనిచేశాడు. అయితే, దేశవాళీ క్రికెట్‌లో లంకాషైర్ తరఫున ఆడేందుకు ఆండర్సన్ సిద్ధం కావడంతో ఆ పోస్టు ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే కివీస్ మాజీ ఆటగాడు టిమ్ సౌథీకి ఇంగ్లండ్ బోర్డు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. కాగా ఇంగ్లండ్ టెస్టు, పరిమిత ఓవర్ల క్రికెట్ హెడ్‌కోచ్‌గా న్యూజిలాండ్ దిగ్గజం బ్రెండన్ మెకల్లమ్ పనిచేస్తున్న విషయం తెలిసిందే. రెడ్‌బాల్ క్రికెట్‌లో మెకల్లమ్ 'బజ్‌బాల్'తో సరికొత్త ప్రయోగాలు చేసి సఫలమైనా.. వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం అనుకున్న ఫలితాలు రాబట్ట లేకపోతున్నాడు.

**ఇప్పటికే న్యూజిలాండ్ నుంచి జీతన్ పటేల్ కూడా**

ఇదిలా ఉంటే.. సౌథీతో మెకల్లమ్‌కు మంచి అనుబంధం ఉంది. అతడి చొరవతోనే ఇంగ్లిష్ జట్టు బోర్డు ఈ కివీస్ పేసర్‌ను కోచింగ్ సిబ్బందిలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు బీబీసీ తన కథనంలో పేర్కొంది. కాగా మెకల్లమ్ జట్టులో ఇప్పటికే న్యూజిలాండ్ నుంచి జీతన్ పటేల్ ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఇంగ్లండ్ జట్టు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అతడు సేవలు అందిస్తున్నాడు. ఇక సౌథీ కూడా చేరితే హెడ్‌కోచ్‌తో కలిపి ఈ సంఖ్య ?మూడుకు చేరుతుంది.

**టీమిండియాతో ఐదు టెస్టులు**

ఇక 36 ఏళ్ల టిమ్ సౌథీ గతేడాది డిసెంబరులో రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ తరఫున 107 టెస్టులు, 161 వన్డేలు, 125 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ రైటార్మ్ పేసర్... ఆయా ఫార్మాట్లలో 391, 221, 164 వికెట్లు తీశాడు. కాగా ఇంగ్లండ్ జింబాబ్వేతో ఏకైక టెస్టుతో తమ వేసవి సీజన్‌ను మొదలుపెట్టనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. అనంతరం జూన్ 20 నుంచి టీమిండియాతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనుంది.

## 2026 ఏషియన్ గేమ్స్‌లో క్రికెట్.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఒలింపిక్ కమిటీ

వచ్చే ఏడాది జపాన్‌లో జరుగనున్న 20వ ఆసియా క్రీడల్లో క్రికెట్ చేరికకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఆర్గనైజింగ్ కమిటీతో భేటి అనంతరం ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా ఈ విషయాన్ని వెల్లడించింది. తదుపరి ఆసియా క్రీడల్లో క్రికెట్‌తో పాటు మిక్సడ్ మార్షల్ ఆర్ట్స్ క్రీడకు కూడా అప్రూవల్ లభించింది. క్రితం ఆసియా క్రీడల్లో (2022 హాంగ్‌ఝౌ గేమ్స్, చైనా) లాగానే ఈసారి కూడా పురుషులు, మహిళల విభాగాల్లో క్రికెట్ పోటీలు జరుగుతాయి. టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. 14 పురుష జట్లు, 9 మహిళల టీమ్స్ పాల్గొంటాయి. గత ఆసియా క్రీడల్లో టీమిండియా పురుషులు, మహిళల విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించింది. ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను తొలిసారి 2010లో పరిచయం చేశారు. ఆతర్వాత కేవలం రెండు సార్లు (2014, 2022) మాత్రమే ఆసియా క్రీడల్లో క్రికెట్‌కు అనుమతి లభించింది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడంతో తదుపరి ఆసియా క్రీడల్లో కూడా క్రికెట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించింది. 1900 (పారిస్ ఒలింపిక్స్) తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చడం ఇదే మొదటిసారి. కేవలం రెండు క్రికెట్ జట్లు పాల్గొన్న ఆ ఒలింపిక్స్‌లో ఫ్రాన్స్‌పై గ్రేట్ బ్రిటన్ 158 పరుగుల తేడాతో విజయం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకుంది. 2026 ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరుగుతాయి. పురుషులు, మహిళల విభాగాల్లో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతుంది. గత ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని భారత పురుషుల టీమ్ అత్యధిక సీడింగ్ (పాయింట్లు) ఆధారంగా గోల్డ్ మెడల్ గెల్చుకోగా.. హర్మన్ నేతృత్వంలోని భారత మహిళల టీమ్ ఫైనల్లో శ్రీలంకపై 19 పరుగుల తేడాతో విజయం సాధించి పసిడి పతకం? కైవసం చేసుకుంది.



## అతడు వచ్చే ఏడాది ఆడకూడదు.. ఇప్పటికైనా చెన్నైని వదిలేయాలి: గిల్‌క్రిస్ట్



ఐపీఎల్-2025 (%ఖూూ% 2025)లో చెన్నై సూపర్ కింగ్స్ దారుణ ఆట తీరుతో విమర్శలు మూటగట్టుకుంటోంది. గతంలో ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన సీఎస్‌కే ఈసారి పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానాన్ని పటిష్టం చేసుకునే దిశగా పయనిస్తోంది. ఇప్పటికి ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో ఏకంగా ఏడు ఓడిపోయి అట్టడుగున పదో స్థానంలో కొనసాగుతోంది. ఐదుసార్లు ట్రోఫీ గెలవడంతో పాటు.. అనేకసార్లు ఫైనల్ చేరిన జట్టుగా ఘనత ఉన్న సీఎస్‌కేకు ఇలాంటి దుస్థితి ఇదే తొలిసారి. ఇక ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడిన తర్వాత చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం వల్ల మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అతడి స్థానంలో దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోని (%మీూ ఐఠ్రశీఅఱ%) మరోసారి సీఎస్‌కే సారథ్య బాధ్యతలు చేపట్టాడు. కాగా వికెట్ కీపర్‌గా ఇప్పటికీ మెరుపు వేగంతో పాదరసంలా కదిలి స్టంపింగ్‌లు చేస్తున్న ధోని.. బ్యాటర్‌గా మాత్రం పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు. 43 ఏళ్ల ఈ వెటరన్ క్రికెటర్ ఐపీఎల్-2025లో తొమ్మిది మ్యాచ్‌లు పూర్తి చేసుకుని కేవలం 140 పరుగులే చేశాడు.

**సీఎస్‌కే భవిష్యత్తు బాగుండాలంటే**

ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్, ఐపీఎల్ విన్నింగ్ కెప్టెన్ అయిన ఆడం గిల్‌క్రిస్ట్ ధోనిని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. సీఎస్‌కే భవిష్యత్తు బాగుండాలంటే ధోని ఆ జట్టుతో తెగదెంపులు చేసుకోవాలని సూచించాడు. ఈ మేరకు క్రిక్‌బజ్ షోలో మాట్లాడుతూ.. "ధోని ఇప్పటికే తాను సాధించాల్సిందంతా సాధించేశాడు. ఆటలో తను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతడి ఇష్టమే. కానీ నా అభిప్రాయం ప్రకారం.. జట్టు భవిష్యత్ దృష్ట్యా అతడు వచ్చే ఏడాది ఆడాల్సిన అవసరం లేదు. ఎంఎస్ ఐ లవ్ యూ. నువ్వొక చాంపియన్‌వి. ఐకాన్‌వి. నువ్వు ఇప్పటికే అన్నీ సాధించేశావు" అని ఆడం గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు.

**ఆ నలుగురిని వదిలించుకోవాలి**

అదే విధంగా.. సీఎస్‌కే వచ్చే ఏడాది ధోనితో పాటు షేక్ రషీద్, డెవాన్ కాన్వే, దీపక్ హుడాలను వదిలించుకోవాలని గిల్‌క్రిస్ట్ సలహా ఇచ్చాడు. కాగా ఆడం గిల్‌క్రిస్ట్ 2009లో దక్కన్ చార్జర్స్ (హైదరాబాద్ ఫ్రాంఛైజీ- ఇప్పుడు మనుగడలో లేదు) కెప్టెన్‌గా వ్యవహరించి.. జట్టుకు ట్రోఫీ అందించాడు. మొత్తంగా ఐపీఎల్‌లో 80 మ్యాచ్‌లు ఆడి 2069 పరుగులు చేశాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉండటం విశేషం. ఇక అంతర్జాతీయ స్థాయిలో ఆస్ట్రేలియా తరఫున గిల్‌క్రిస్ట్.. 96 టెస్టులు, 287 వన్డేలు, 13 టీ20 మ్యాచ్‌లు ఆడి.. ఆయా ఫార్మాట్లలో 5570, 9619, 272 పరుగులు చేశాడు. మరోవైపు ధోని టీమిండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించాడు.

టీ20 ప్రపంచకప్-2007, వన్డే వరల్డ్‌కప్-2011, చాంపియన్స్ ట్రోఫీ-2013 గెలిచిన దిగ్గజ కెప్టెన్‌గా తన పేరును చరిత్ర పుటల్లో లిఖించుకున్నాడు. భారత్ తరఫున మొత్తంగా 90 టెస్టులు, 350 వన్డేలు, 98 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 4876, వన్డేల్లో 10773, టీ20లలో 1617 పరుగులు సాధించాడు. ఇక ఐపీఎల్‌లో అత్యధికంగా ఇప్పటికి 273 మ్యాచ్‌లు ఆడిన ధోని 5383 పరుగులతో సీఎస్‌కే టాప్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. అదే విధంగా కెప్టెన్‌గా సీఎస్‌కేకు టైటిల్ అందించిన ఘనత ధోని సొంతం.

## క్రికెట్ నీకు రెండో ఛాన్స్ ఇచ్చింది.. కానీ..

ఢ.ి ల్లీ క్యాపిటల్స్ స్టార్ కరుణ్ నాయర్ ఆట తీరును భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శించాడు. ఐపీఎల్-2025 రూపంలో తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో కరుణ్ విఫలమవుతున్నాడని పేర్కొన్నాడు. ఇలాగే కొనసాగితే వచ్చే సీజన్‌లో ఆడటం కష్టమేనని అభిప్రాయపడ్డాడు. కాగా 2013 నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్న కరుణ్ నాయర్ .. ఇటీవలి కాలంలో దేశవాళీ క్రికెట్‌లో దుమ్ములేపాడు. విదర్భ తరఫున రంజీల్లో, వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో వరుస శతకాలతో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలో కరుణ్‌కు మళ్లీ జాతీయ జట్టులో చోటు ఇవ్వాలనే డిమాండ్లు పెరిగాయి.

రూ. 30 లక్షల కనీస ధరతో

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లోనూ ఆడించాలని హర్భజన్ సింగ్ వంటి మాజీ క్రికెటర్లు కరుణ్‌కు మద్దతు పలికారు. కానీ సెలక్టర్లు మాత్రం అతడిని పట్టించుకోలేదు. ఇదిలా ఉంటే.. రూ. 30 లక్షల కనీస ధరతో కరుణ్ నాయర్ ఐపీఎల్-2025 మెగా వేలంలో తన పేరును రిజిస్టర్ చేసుకున్నాడు. ఈ క్రమంలో రూ. 50 లక్షలకు ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని కొనుగోలు చేసింది. అయితే, ఇప్పటి వరకు ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచ్‌లలో కలిపి కరుణ్ నాయర్ కేవలం 154 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 87. ఇక తాజాగా మంగళవారం నాటి మ్యాచ్‌లోనూ కరుణ్ విఫలమయ్యాడు.

వన్‌డౌన్‌లో

అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. లక్ష్య ఛేదనలో భాగంగా కరుణ్ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. మొత్తంగా పదమూడు బంతులు ఎదుర్కొని 15 పరుగులు చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. వైభవ్ అరోరా బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్ (%ాదీఔ%)గా వెనుదిరిగాడు. ఇక ఈ మ్యాచ్‌లో కేకేఆర్ విధించిన 205 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఢిల్లీ ఓటమిపాలైంది. ఆఖరి వరకు పోరాడినా పద్నాలుగు పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో కేకేఆర్ చేతిలో ఢిల్లీ ఓటమి అనంతరం కామెంటేటర్ ఆకాశ్ చోప్రా కరుణ్ నాయర్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

క్రికెట్ నీకు రెండో అవకాశం ఇచ్చింది.. కానీ

"క్రికెట్ నీకు రెండో అవకాశం ఇచ్చింది. కానీ దానిని నువ్వు సద్వినియోగం చేసుకోవడం లేదు. ఇప్పటి వరకు కేవలం ఒక్కే మంచి ఇన్నింగ్స్ ఆడావు. రెండు, మూడు రనౌట్లలో భాగమయ్యావు. కానీ నీ స్థాయికి తగ్గట్లుగా ఆడలేకపోతున్నావు. నీ నుంచి భారీ ఇన్నింగ్స్ రావడం లేదు. ముఖ్యంగా టాపార్డర్‌లో అదీ వన్‌డౌన్‌లో ఆడుతున్నా బ్యాట్ ఝులిపించలేకపోతున్నావు. ఇలా అయితే కష్టమే" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. కాగా కరుణ్ నాయర్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు మొత్తంగా 82 మ్యాచ్‌లు ఆడి 1650 పరుగులు చేశాడు. ఇందులో 11 అర్ధ శతకాలు ఉన్నాయి. గతంలో అతడు పంజాబ్ కింగ్స్ (రూ. 5.6 కోట్లు), రాజస్తాన్ రాయల్స్, కోల్‌కతా, లక్నో సూపర్ జెయింట్స్ తదితర ఫ్రాంఛైజీలకు ఆడాడు.





**ఐపీఎల్-2025: ఢిల్లీ వర్సెస్ కోల్‌కతా**

టాస్: ఢిల్లీ.. తొలుత బౌలింగ్

కోల్‌కతా స్కోరు: 204/9 (20)

ఢిల్లీ స్కోరు: 190/9 (20)

ఫలితం: పద్నాలుగు పరుగుల తేడాతో ఢిల్లీపై కోల్‌కతా విజయం

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: సునిల్ నరైన్ (3/29).

## ఆ 'మూడు రికార్డులు' ఎవ్వరూ బద్దలు కొట్టలేరు..!

టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ ఇవాళ (ఏప్రిల్ 30) 38వ పడిలోకి అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా హిట్‌మ్యాన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. సహచర క్రికెటర్లతో పాటు అభిమానులు సోషల్‌మీడియా వేదికగా రోహిత్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఐపీఎల్ 2025 ఆడుతున్న రోహిత్.. తన జట్టు సభ్యులు మరియు భార్య రితక సజ్దేతో కలిసి కేక్ కట్ చేశాడు. హిట్‌మ్యాన్ పుట్టిన రోజు సందర్భంగా అతను సాధించిన రికార్డులపై ఓ లుక్కేద్దాం. 2007లో టీమిండియా తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రోహిత్ శర్మ తన కెరీర్‌లో ఎన్నో అద్భుతాలు చేశాడు. ఆటగాడిగా, కెప్టెన్‌గా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. టీమిండియా తరఫున 67 టెస్టులు, 273 వన్డేలు, 159 టీ20లు ఆడిన హిట్‌మ్యాన్ మూడు ఫార్మాట్లలో కలిపి 19700 పరుగులు చేశాడు. ఇందులో 49 సెంచరీలు, 108 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో డెక్కన్ చార్జర్స్, ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన రోహిత్ మొత్తం 266 మ్యాచ్‌లు ఆడి 2 సెంచరీలు, 45 హాఫ్ సెంచరీల సాయంతో 6868 పరుగులు చేశాడు. రోహిత్ తన సుదీర్ఘ కెరీర్‌లో భారత జట్టు, తన ఐపీఎల్ జట్లైన డెక్కన్ చార్జర్స్, ముంబై ఇండియన్స్ తరఫున ఎన్నో రికార్డులు సాధించాడు. వీటిలో మూడు రికార్డులు మాత్రం ఎప్పటికీ పదిలంగా ఉంటాయి. అవేంటంటే..

వన్డేల్లో అత్యధిక స్కోర్ (264)

2014, నవంబర్ 13న రోహిత్ శర్మ శ్రీలంకపై 264 పరుగులు (173 బంతుల్లో 33 ఫోర్లు, 9 సిక్సర్లు) చేశాడు. వన్డే క్రికెట్ చరిత్రలో ఇప్పటికీ ఇదే అత్యుత్తమ స్కోర్‌గా చలామణి అవుతుంది. బహుశా మున్ముందు కూడా ఈ రికార్డు పదిలంగానే ఉండే అవకాశం ఉంది. వన్డేల్లో ఇంత భారీ ఇన్నింగ్స్‌లు ఆడాలంటే చాలా సహనం కావాలి. నేటి తరం? క్రికెటర్లలో ఇది కొరవడింది. కాబట్టి ఈ రికార్డు వన్డే క్రికెట్ చరిత్రలో చిరకాలం పదిలంగా ఉండే అవకాశం ఉంది.

సింగిల్ వరల్డ్‌కప్‌లో అత్యధిక సెంచరీలు (5)

2019 వన్డే వరల్డ్‌కప్‌లో రోహిత్ సెంచరీల సునామీ సృష్టించాడు. ఆ టోర్నీలో ఏకంగా ఐదు సెంచరీలు (సౌతాఫ్రికా, పాకిస్తాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, శ్రీలంక?) సాధించి చరిత్ర సృష్టించాడు. ఓ వరల్డ్‌కప్ ఎడిషన్‌లో ఓ ఆటగాడు చేసిన అత్యధిక సెంచరీలు ఇవే. ఈ టోర్నీలో హిట్‌మ్యాన్ ఉగ్రరూపం దాల్చి 9 మ్యాచ్‌ల్లో 648 పరుగులు చేశాడు. వన్డే క్రికెట్ చరిత్రలో ఈ రికార్డు బద్దలు కొట్టడం కూడా దాదాపుగా అసాధ్యమే.

వన్డేల్లో అత్యధిక డబుల్ సెంచరీలు (3)

వన్డేల్లో ఒక్క డబుల్ సెంచరీ చేస్తేనే అత్యద్భుతం అనుకునే రోజుల్లో హిట్‌మ్యాన్ ఏకంగా మూడు డబుల్ సెంచరీలు బాది చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఇప్పటివరకు 10 డబుల్ సెంచరీలు నమోదు కాగా.. అందులో రోహిత్ ఒక్కడే మూడు సాధించడమంటే మామూలు విషయం కాదు. 2013లో ఆస్ట్రేలియాపై తన తొలి డబుల్ సెంచరీ (208 నాటౌట్) సాధించిన హిట్‌మ్యాన్ ఆతర్వాతి ఏడాదే (2014) శ్రీలంకపై వరల్డ్ రికార్డు డబుల్ సెంచరీ (264) సాధించాడు. 2017లో రోహిత్ మరోసారి శ్రీలంకపై డబుల్ సెంచరీ (208 నాటౌట్) చేశాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్ చాలా రికార్డులు నమోదు చేసినప్పటికీ ఈ రికార్డులను మాత్రం ఎవరూ బద్దలు కొట్టలేదు.

ప్లేయర్‌గా, కెప్టెన్‌గా రోహిత్ సాధించిన పలు ఘనతలు/రికార్డులు..

వరల్డ్‌కప్ సెంచరీలు- 7

కెప్టెన్‌గా 2 ఐసీసీ టైటిళ్లు (2024 టీ20 వరల్డ్‌కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ)

ఆటగాడిగా 4 ఐసీసీ టైటిళ్లు

వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు

సింగిల్ వరల్డ్‌కప్‌లో అత్యధిక సెంచరీలు

వన్డేల్లో అత్యధిక స్కోర్

కెప్టెన్‌గా అత్యధిక విన్నింగ్ పర్సంటేజీ (కనీసం? 100 అంతర్జాతీయ మ్యాచ్‌లు)

కెప్టెన్‌గా 5 ఐపీఎల్ టైటిళ్లు

ఆటగాడిగా 6 ఐపీఎల్ టైటిళ్లు



# సినిమా చిత్రం

## రేర్ ఫీట్ ను సాధించిన మోహన్ లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి ఎంతోమంది ప్రేక్షకుల్ని సంపాదించుకున్నాడు. మోహన్ లాల్ సృష్టించిన రికార్డులు, ఆయన సాధించిన ఫీట్లు మామూలువి కావు. రీసెంట్ గా ఎల్2 ఎంపురాన్ తో బ్లాక్ బస్టర్ అందుకున్న మోహన్ లాల్, ఆ సినిమాతో మలయాళంలో రికార్డులు సృష్టించాడు. ఎల్2 ఎంపురాన్ తర్వాత మోహన్ లాల్ నుంచి మరో సినిమా వచ్చింది. అదే తుదరుమ్. ఆరు పదుల వయసులో కూడా మోహన్ లాల్ యంగ్ హీరోలకు పోటీగా సినిమాలు చేస్తూ మలయాళ ఆడియన్స్ తో పాటూ తెలుగు ప్రేక్షకుల్ని కూడా మెప్పిస్తూ వస్తున్నాడు. వరుసగా సినిమాలు చేస్తూ వాటితో రికార్డులు సృష్టిస్తున్న మోహన్ లాల్ ఇప్పుడు మరో అరుదైన రికార్డును సాధించాడు. కేరళలో మొదటి నాలుగు రోజుల్లో అత్యధిక ఆడియన్స్ ను సొంతం చేసుకున్న సినిమాలు మూడు ఉండగా, ఆ మూడు సినిమాలూ మోహన్‌లాల్‌వే అవడం విశేషం. టాప్3లో మొదటిగా ఎల్2: ఎంపురాన్ ఫస్ట్ ప్లేస్ లో ఉంది. ఈ సినిమాను మొదటి నాలుగు రోజుల్లో ఏకంగా 25. 65 లక్షల మంది సందర్శించారు. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా అందరి ప్రశంసలు అందుకుని సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ లూసిఫర్ కు సీక్వెల్ గా తెరకెక్కింది. ఇక రెండో స్థానంలో లూసిఫర్ సినిమా ఉంది. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలోనే తెరకెక్కిన ఈ సినిమా రిలీజ్ అయిన టైమ్ లో మలయాళ ఇండస్ట్రీలో సెన్సేషన్ సృష్టించిన విషయం తెలిసిందే. ఈ మూవీని మొదటి నాలుగు రోజుల్లో 18 లక్షల మంది సందర్శకులు వీక్షించారు. ఈ సినిమాను తెలుగులో గాడ్ ఫాదర్ పేరుతో మెగాస్టార్ చిరంజీవి రీమేక్ చేశాడు. ఇక మూడో ప్లేస్ లో తుదరుమ్ సినిమాను 17 లక్షల మంది సందర్శకులు వీక్షించారు. మోహన్ లాల్ ఈ అరుదైన ఫీట్ ను సాధించడం పట్ల ఆయన ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు.

## హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!



వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొం దుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సిని మాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసు కుంది. గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మ డు తాజాగా కొరి యన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలు స్తోంది.

హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపిం చబోతుం దనే వార్తలు వస్తు న్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరో యిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరి యంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది. కనుక ఆయన సినిమా హిట్ అయితే, ఆ సినిమాలోని ఈ పాటకు మంచి రెస్పాన్స్ దక్కితే తప్పకుండా ముందు ముందు ఈ అమ్మడు టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ ఆఫర్లు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్ లుక్ నుంచి మొదలుకుని ప్రతి ఒక్కటి చాలా విభిన్నంగా ఉంటుందని మేకర్స్ అంటున్నారు. వరుణ్ తేజ్‌లోని కామెడీ యాంగిల్ ను ఎఫ్ 2, ఎఫ్ 3 లో చూసిన ప్రేక్షకులు మరోసారి ఈ సినిమాలో ఆయన కామెడీ యాంగిల్‌ను చూస్తారని సమాచారం అందుతోంది. మాస్ ఆడియన్స్‌ను మెప్పించే విధంగా దక్ష ఐటెం సాంగ్ ఉండబోతుంది. ప్రస్తుతం ఐటెం సాంగ్ షూటింగ్ జరుగుతుందని సమాచారం అందుతోంది. అయితే ఇప్పటి వరకు అధికారికంగా మాత్రం క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేసే విధంగా మేర్లపాక గాంధీ ప్రయత్నాలు చేస్తున్నాడు.

## రష్మిక.. డిజాస్టర్ దెబ్బ పోవాలంటే ఈసారి కొట్టాల్సిందే..



ఇటీవల బాలీవుడ్ లో అద్భుతమైన విజయాలను అందుకున్న నటి రష్మిక మందన్నా, ప్రస్తుతం కొత్త సవాలును ఎదుర్కొంటోంది. 'పుష్ప 2', 'అనిమల్', 'ఛావా' వంటి సినిమాలతో వరుసగా 500 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చిన రష్మిక, బాలీవుడ్‌లో దీపికా పదుకొణె, ఆలియా భట్‌లను కూడా ఓడించినట్టు ట్రేడ్ విశ్లేషకులు పేర్కొన్నారు. కానీ ఈ గ్లోరీస్ జర్నీకి మధ్యలో 'సికందర్' రూపంలో ఓ పెద్ద బ్రేక్ తగిలింది. సల్మాన్ ఖాన్ సరసన నటించిన 'సికందర్' సినిమా కథాపరంగా విఫలమైంది. కంటెంట్‌లో పస లేకపోవడం, రష్మిక పాత్ర రెగ్యులర్ ట్రాక్ లో ఉండటంతో విమర్శలు వెల్లువెత్తాయి. ట్రోలింగ్‌ను ఎదుర్కోవడం రష్మికకు పెద్ద షాక్‌గా మారింది. ఇక ఈ కామెంట్స్ ను దాటి మళ్లీ రష్మిక సత్తా చూపించాలంటే మరో సాలీడ్ హిట్ అందుకోవాల్సిన అవసరం ఉంది. ఇక ఇప్పుడు హోప్స్ అన్నీ 'థామ' మీదే ఉన్నాయి. మాడాక్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌లో రష్మిక, ఆయుష్మాన్ ఖురానా జోడీగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఊటీ కొండల్లో షూటింగ్ జరుగుతోంది. హారర్ ఎలిమెంట్స్ మిక్స్ తో ఉన్న కామెడీ ట్రాక్‌తో మాడాక్ సంస్థకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఈ ప్రొడక్షన్ లో వచ్చిన స్త్రీ సీరీస్, బెడియా, ముంజ్యా సినిమాలు వందల కోట్లు రాబట్టయి. ముఖ్యంగా స్త్రీ 2 800 కోట్లు రాబట్టింది.

అందుకే ఈ 'థామ'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇక దీపావళి సీజన్‌లో, అక్టోబర్ 19న విడుదల కాబోతున్న ఈ సినిమా రష్మికకు కీలక పరీక్షగా మారనుంది. సికందర్ ఫెయిల్యూర్ తరువాత ఆమెను తిరిగి స్టార్ రేసులో నిలబెట్టే అవకాశం ఇది. అదే సమయంలో బాలీవుడ్ ప్రేక్షకుల్లో కొత్తగా యూత్ ఫేవరైట్‌గా నిలబడేందుకు రష్మికకి ఇది మంచి ఛాన్స్. 'థామ' లో ఆమె పాత్రను బలంగా రాసారని, స్క్రీన్ టైమ్ కూడా మెరుగుగా ఉంటుందని సమాచారం. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, ఇప్పటివరకు రష్మిక నటించిన పాన్ ఇండియా సినిమాల్లో మాస్ అవుట్‌పుట్ ఎక్కువగా కనిపించేది. కానీ 'థామ' వంటి హారర్ కామెడీ సినిమాతో ఆమె నటనలో న్యూ సైడ్ చూపించబోతున్నారు. ఆ పాత్రను ఆమె ఎంవగా కనిపించేది. కానీ 'థామ' వంటి హారర్ కామెడీ సినిమాతో ఆమె నటనలో తవరకు విజయవంతంగా మోస్తుందన్నదే ఈ ఫెస్టివల్ బాక్సాఫీస్ వార్‌లో కీలకం కానుంది. మొత్తంగా చూస్తే, 'థామ' రష్మికకు మరో మేజర్ టర్నింగ్ పాయింట్ అవుతుంది. దీపావళి బాక్సాఫీస్‌లో ఈ సినిమా సూపర్ హిట్ అయితే, 'సికందర్' వలయాన్ని పూర్తిగా చెరిపేసి మళ్లీ రష్మికను బాలీవుడ్ క్వీన్‌గా నిలబెట్టొచ్చు. కానీ మరోసారి ఫ్లాప్ ఎదురైతే మాత్రం, కొత్త వారితో పోటీ మరింత కఠినం కావడం ఖాయం.



## ప్రభాస్, అనుష్క, చిరంజీవి, రిషబ్ షెట్టీ.. బిగ్ బాక్సాఫీస్ క్లాష్?

: ప్రభాస్, అనుష్క, చిరంజీవి, రిషబ్ షెట్టీ.. బిగ్ బాక్సాఫీస్ క్లాష్? తెలుగు సినిమా ప్రేక్షకులు ఎదురుచూస్తున్న గ్రాండ్ ఫెస్టివల్ సీజన్ మళ్ళీ దసరా కానుంది. వేసవిలో పెద్ద సినిమాలు రాకపోవడంతో, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు ఇప్పుడు దసరా సీజన్‌పై పూర్తి దృష్టి పెట్టారు. షూటింగ్‌లు పూర్తి అయినా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల వల్ల వాయిదా పడిన భారీ సినిమాలు ఇప్పుడు ఒకేసారి దసరాకు రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. దీంతో అక్టోబర్ నెల బాక్సాఫీస్ దగ్గర పెద్ద పోటీ మొదలయ్యేలా కనిపిస్తోంది. ఈ పోటీలో నెంబర్ వన్ అట్రాక్షన్ ప్రభాస్ నటించిన రాజా సాబ్. ఏప్రిల్ రిలీజ్ కోసం ప్లాన్ చేసినప్పటికీ, సాంకేతిక పనుల్లో జాప్యం కారణంగా రిలీజ్‌ను దసరాకు మళ్లించారు. అయితే

రాజా సాబ్ విషయంలో ఎప్పుడూ ఒక కన్ఫ్యూజన్ ఉంటుందన్నది అందరికీ తెలిసిందే. తుది నిర్ణయం ఇంకా అధికారికంగా రాలేదు. అయినా ఇప్పటివరకు లెక్కలు చూస్తే, దసరా రిలీజ్ టార్గెట్ అన్న మాట వినిపిస్తోంది. ఇక మరోవైపు అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన ఘాటి సినిమా కూడా దసరా రిలీజ్‌నే లక్ష్యంగా పెట్టుకుంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, విజువల్ వర్క్స్ కారణంగా లేట్ అవుతోంది. మొదట ఏప్రిల్ 18న థియేటర్స్ లోకి రావాల్సిన ఈ మూవీ ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్ తోనే డైరెక్ట్ క్లాష్ చేసే పరిస్థితిలో ఉంది. ఇది నిజమైతే, ఈ 'బాహుబలి' జోడి బాక్సాఫీస్ వద్ద తలపడడం ఇంట్రెస్టింగ్ గా మారే అవకాశం ఉంటుంది. దీనికితోడు చిరంజీవి నటిస్తున్న భారీ విజువల్ ఫాంటసీ డ్రామా విశ్వంభర కూడా పోస్ట్ ప్రొడక్షన్ కారణంగా వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. మొదట ఆగస్టు/సెప్టెంబర్ రిలీజ్ అనుకున్నారు. కానీ ప్రస్తుత వేగం చూస్తే, దీని రిలీజ్ కూడా దసరాకే వస్తుందని ఊహిస్తున్నారు. ఒకవేళ ఇది జరిగితే, మరో స్టార్ హీరో కూడ పోటీకి వచ్చేస్తాడు. టాలీవుడ్ కాకుండా, కన్నడ ఇండస్ట్రీ నుంచి రిషబ్ షెట్టి కాంతార: చాప్టర్ 1 కూడా అధికారికంగా దసరా రిలీజ్ లాక్ చేసేసింది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, పోస్టర్స్ బట్టి ఆడియన్స్ లో మంచి హైప్ క్రియేట్ అయింది. ఇదే సమయంలో బాలయ్య అఖండ 2 కూడా సెప్టెంబర్ చివర బరిలో దిగే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే, దసరా 2025 బాక్సాఫీషెడ్యూల్ చేసుకున్నారు. కానీ చిన్నపాటి ఆలస్యం జరిగితే, అది కూడా దసరాస్ దగ్గర మామూలు పండగ కాదు. అన్ని అనుకున్నట్లే తే పెద్దగా గ్యాజరిగిప్ లేకుండా ప్రభాస్, అనుష్క, చిరంజీవి, రిషబ్ షెట్టి, బాలకృష్ణ వంటి స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి పోటీకి రావడం ఇప్పుడు ఖాయంగా కనిపిస్తోంది. ఇది ఏ సినిమాకు ప్లస్ అవుతుందో, ఏ సినిమాకు మైనస్ అవుతుందో వేచి చూడాల్సిందే. మరికొద్ది వారాల్లో అధికారిక తేదీలు వెల్లడవుతాయని సమాచారం.



## సౌండ్ లేకుండా 70 కోట్లు కొట్టేసిన సినిమా




ఇప్పుడు సినిమా విడుదల అంటే సోషల్ మీడియాలో హడావుడి, ఇంటర్వ్యూల హడావుడి, యూట్యూబ్, బిల్ల్‌బోర్డ్స్, ప్రీ రిలీజ్ ఈవెంట్ల దాకా వెళ్లకపోతే ఆ సినిమాకే రిలీజ్ లేదనిపించే రోజులు వచ్చాయి. కానీ ఈ గ్లామర్ ప్రమోషన్ పక్కన పెట్టేసి, కేవలం కథే ప్రమోషన్ అనే ఫార్ములాతో ఊపిరి పీల్చుకుండా విజయాన్ని వేటాడుతున్న సినిమా 'తుడరుమ్'. తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా ఎవరూ అంచనా వేయని ఈ మలయాళ థ్రిల్లర్ ఇప్పుడు దేశవ్యాప్తంగా ట్రేడ్ వర్గాల్లో సీరియస్‌గా చర్చనీయాంశమవుతోంది. వారం కూడా కాకుండా రూ.70 కోట్లు వసూలు చేసి, వంద కోట్లు టార్గెట్ చేస్తోందంటే.. అది కంటెంట్ వల్ల వచ్చిన క్రేజ్ తప్ప, స్టార్ పవర్ వల్ల కాదనడానికి ఇదే ఉదాహరణ కావాలి. మోహన్ లాల్ వంటి నటుడు ప్రెస్ మీట్లు, ప్రోమో షోలూ లేకుండా ఇలా థియేటర్లలో నిలబెట్టడం నిజంగా అరుదైన విషయం. అసలు ఈ సినిమా కోసం ఓ ఇంటర్వ్యూకైనా మోహన్ లాల్ వెళ్లారా? డైరెక్టర్ తరుణ్ మూర్తి ఎక్కడైనా ప్రచారం చేశారా? కనీసం యూట్యూబ్ షార్ట్ ఇంటర్వ్యూలు కూడా రాలేదు. కానీ కేరళలో థియేటర్ల పరిస్థితి చూస్తే, ప్రీమియర్ షోల దగ్గరి నుంచే హౌస్ ఫుల్స్. అటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా సైలెంట్ గా రిలీజ్ అయ్యినా, కొన్ని చోట్ల మంచి ఆక్యుపెన్సీకి చేరుకోవడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరుగు తున్నాయి. కథ పరంగా చూస్తే ఇది 'దృశ్యం 'కు దగ్గర గా అనిపిం చొచ్చు. కానీ స్క్రీన్‌ప్లే, ఎమోషన్, ఫ్యామిలీ లేయర్స్, పోలీసుల నేపథ్యాన్ని కలిపి దర్శకుడు కొత్తగా మలిచాడు. ముఖ్యంగా రంగస్థలంలోని చివరి ట్విస్ట్‌ని తీసుకుని, అది ఒక కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేస్తుందన్న కోణంలో చూపించారు. కథన శైలి చాలా సూటిగా, ఎక్కడా చెదరకుండా సాగిపోవడం ప్రేక్షకుల్ని ఎమోషనల్‌గా కలిపేసింది. జెక్స్ బిజోయ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథకి కొత్త ఊపును అందించింది. ఇప్పుడు ఈ సినిమా హవా చూసి ట్రేడ్ వర్గాల్లో ఓ చర్చ మొదలైంది స్టార్ ప్రమోషన్ అవసరమేనా? ఒక సినిమా నమ్మకంగా తయారు చేస్తే, కంటెంట్‌నే నమ్మితే%ా% ఆడియన్స్ ఎప్పుడూ అద్భుతంగా స్పందిస్తారు. ఇక్కడ 'తుడరుమ్' చేసినదే అదే. పాన్ ఇండియా సినిమా అంటే 200 కోట్ల బడ్జెట్ కావాలి అనే కాన్సెప్ట్‌కు ఇది షాక్ లాంటి ఉదాహరణ. చిన్న బడ్జెట్, పెద్ద విజయం. అంతే కాదు, ఇప్పుడు తుడరుమ్ సక్సెస్ చూసి, రెండో పార్ట్ సిద్ధం అవుతోంది. మొత్తానికి చెప్పాలంటే, 'తుడరుమ్' పాఠం స్పష్టం %-% ప్రేక్షకుల్నీ, థియేటర్లనీ ఒక గొప్ప కథలే నడుపుతాయి. ప్రమోషన్ గొడవలూ, ఫ్యాన్స్ షోలూ లేని సినిమాలు కూడా గొప్ప విజయం సాధించగలవని మళ్లీ రుజువైంది. ఇక ఈ సినిమాతో కొత్త ఫ్రాంచైజ్ రూపుదిద్దుకుంటుందన్న మాట కూడా ఆసక్తికరంగా మారింది.

## నాని మూవీ రిజల్ట్ కోసం నాగ్ వెయిటింగ్



గత కొంతకాలంగా అక్కినేని హీరోలు సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్నారు. నాగార్జున నుంచి నాగచైతన్య, అఖిల్ అందరిదీ ఇదే పరిస్థితి. నాగ చైతన్య ఆ పరిస్థితులను దాటుకుని రీసెంట్ గానే తండేల్ సినిమాతో హిట్ అందుకున్నాడు. అఖిల్ పరిస్థితి చెప్పే పన్లేదు. ఇక నాగార్జున నా సామిరంగ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని చేస్తే ఆ సినిమా బాగానే ఆడింది కానీ అతను అనుకున్న స్థాయి రెస్పాన్స్ మాత్రం తెచ్చుకోలేకపోయింది. నా సామిరంగ సినిమా వచ్చి సంవత్సరంన్నర అవుతున్నప్పటికీ నాగ్ మరో సినిమాను ఒప్పుకుంది లేదు. అలా అని నాగ్ ఖాళీగా ఏమీ లేడు. కోలీవుడ్ హీరో ధనుష్ తెలుగులో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో చేస్తున్న కుబేర సినిమాలో నాగార్జున ఓ కీలక పాత్ర చేస్తున్నాడు. ఇంకా చెప్పాలంటే అది మల్టీస్టారర్ గా తెరకెక్కుతోంది. ఈ సినిమాలో నాగార్జున పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుం దంటున్నారు. దీంతో పాటూ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న కూలీ సినిమాలో కూడా నాగ్ ఓ గెస్ట్ రోల్ చేస్తున్నాడు. ఈ సినిమాపై కూడా అందరికీ మంచి అంచనాలున్నాయి. ఈ రెండు క్రేజీ సినిమాలూ ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయినప్పటికీ నాగ్ సోలో హీరోగా ఓ సినిమా చేసి, సాలిడ్ కంబ్యాక్ ఇవ్వాలని ఆయన ఫ్యాన్స్ కోరుతు న్నారు. నాగ్ కూడా దీనిపైనే వర్క్ చేస్తున్నాడు. సోలో గా సినిమా చేయడం కోసం నాగార్జున ప్రస్తుతం కథలను వినే పనిలో బిజీగా ఉన్నాడు. రీసెంట్ గానే హిట్ ఫ్రాంచైజ్ డైరెక్టర్ శైలేష్ కొలను నాగార్జునకు ఓ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ను నెరేట్ చేశాడట. నాగ్ కు కూడా ఆ స్టోరీ లైన్ నచ్చడంతో ఫుల్ స్క్రిప్ట్ రెడీ చేసి నెరేషన్ ఇవ్వమని చెప్పాడట. దీంతో నాగ్ ఇప్పుడు శైలేష్ చేసిన తాజా సినిమా హిట్3 రిజల్ట్ కోసం వెయిట్ చేస్తున్నాడట. హిట్3 ఆడియన్స్ ను ఆకట్టుకోవడంలో సక్సెస్ అయితే శైలేష్, తన సినిమాను ఇంకా బాగా ప్రెజెంట్ చేయగలడనే నమ్మకం నాగ్ కు కలుగుతుంది. అందుకే నాని సినిమా రిజల్ట్ కోసం నాగ్ వెయిట్ చేస్తున్నాడట. నాని హీరోగా తెరకెక్కిన హిట్3 మే 1న రిలీజ్ అవుతోంది. భారీ అంచనాలతో రిలీజవుతున్న ఈ సినిమా ఫలితంపై శైలేష్, నాగ్ మూవీ డిపెండ్ అయి ఉంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499